మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ 26 మంగళవారం నవంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 71




## రేవంత్ మంత్రివర్గంలోకి
# ఆ నలుగురు

- ఢిల్లీలో ఖరారు, పలువురి మంత్రుల శాఖల మార్పు..
- మంత్రివర్గ విసర్తణలో శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- గడ్డం వివేక్,పి. సుదర్శన్‌రెడ్డి పేర్లు ఖరారు?
- కీలకమైన హెూంశాఖను సీతక్కకు?
- మైనార్టీ కోటాలో ఇప్పట్లో ఎవరికీ ఛాన్స్ లేనట్లే
- మంత్రివర్గ విస్తరణ ఖరారుకు ఢిల్లీకి సీఎం రేవంత్

2


సీతక్కకు హెూంశాఖ

**అమరావతి-నవభూమిబ్యూరో**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం అవుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. దీంతో, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరగనుంది. అదే రోజు నుంచి అసెంబ్లీ సమావే శాల నిర్వహణకు నిర్ణయించారు. కొత్త నిర్ణయాల ప్రకటనకు సిద్ధం అవుతున్నారు. దీంతో, ఏడాది పాలన పూర్తికి ముందే మంత్రివర్గ విస్తరణ కు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. ఈ రోజు ఢిల్లీ వెళ్తున్న సీఎం రేవంత్ పార్టీ ముఖ్యులతో సమావేశం కానున్నారు. ఢిల్లీ పర్యటనలో తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయింది. చాలా రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ తన కేబినెట్‌లో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్న వేళ ఇక విస్తరణ పూర్తి చేసేందుకు పార్టీ నాయకత్వం అనుమతి ఇచ్చింది. ఈ రోజు ముఖ్యమం త్రి రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. ప్రజాపాలన విజయోత్స వాల గురించి వివరించి.. పార్టీ ముఖ్య నేతలను ఈ ఉత్సవాలకు ఆహ్వానించనున్నారు. రాహుల్ గాంధీతో రేవంత్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తరువాత విస్తరణ చేపట్టాలని గతంలోనే

# తేలని మహా సీఎం?

- బీజేపీకి మెజార్టీ సీట్లు ..ఫడ్నవీస్‌కు ఛాన్స్
- లేదాదేవేంద్ర ఫడ్నవీస్‌కు డిప్యూటీ సీఎంతో సరి
- షిండే లేదా అజిత్ పవార్‌కు సీఎం ఛాన్స్
- రేపటితో ముగియనున్న అసెంబ్లీ కాలపరిమితి
- నేడు సీఎల్పీ నేత ఎంపిక..ప్రమాణస్వీకారం

2



**ముంబై-నవభూమిబ్యూరో**

టెన్షన్ పుట్టిస్తున్న మహా సీఎం ఎంపిక.. ఫడ్నవీస్‌కు నో ఛాన్స్? అంచనాలకు మించిన విజయాన్ని సొంతం చేసుకోవటం ద్వారా మహా ఆనందంగా ఉంది బీజేపీ అగ్రనాయకత్వం. అంచనాలకు మించిన విజయాన్ని సొంతం చేసుకోవటం ద్వారా మహా ఆనందంగా ఉంది బీజేపీ అగ్రనాయకత్వం. దేశంలో సంపన్న రాష్ట్రాల్లో ఒకటి.. దేశ ఆర్థిక రాజధాని నగరానికి ప్రాతినిధ్యం వహించే మహారాష్ట్ర అధికార పగ్గాలు చేతికి రావటం దేశ రాజకీయాల్ని ఎంతలా ప్రభావితం చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభుత్వాన్ని సొంతంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజా ర్టీని బీజేపీ సొంతం చేసుకున్నా.. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో మాత్రం ఆచితూచి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. మహాయుతి కూటమిలోని 3 పార్టీల నేతలు సీఎం కుర్చీ కోసం పోటీ పడుతున్నారు. బీజేపీ సీనియర్ నేత.. గతంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు మాత్రం అవకాశం దక్కేది లేదని స్పష్టం చేస్తున్నారు. ఆయన్ను ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెడతారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేసులో ప్రస్తుత సీఎం శివసేన (షిండే) అధినేత ఏక్ నాథ్ షిండే మరోసారి తనకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నా రు. అదే సమయంలో.. ఎన్సీపీ చీఫ్ కం ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కూడా ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఈ ఇద్దరిలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని చెబుతున్నారు. అత్యధిక సీట్లను సొంతం చేసుకున్నప్పటికీ.. ముఖ్యమంత్రి పదవిని తమ పార్టీకి చెందిన నేతకు కట్టబెట్టే విషయంలో బీజేపీ అగ్ర నాయకత్వం సుముఖంగా లేనట్లుగా

# అదానీ పైసలొద్దు

2

- అదానీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి షాకింగ్ నిర్ణయం!
- చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు
- స్కిల్ యూనివర్సిటీ కోసం విరాళాల సేకరణ..చాలా మంది విరాళాలు
- వందకోట్లు ఇస్తామని అదాని నుంచి కబురురాగా దాన్ని తిరస్కరించాం
- దేశ వ్యాప్తంగా అదానీపై చర్చ జరుగుతుండటంతో ఈ నిర్ణయం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న అదానీ వ్యవహారం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది . అదానీ ఇచ్చే డబ్బులు తెలంగాణ రాష్ట్రానికి వద్దని తేల్చిపారేసింది. యూఎస్‌లో అదానిపైన లంచం, మోసం ఆరోపణల కేసు నమోదు కావడంతో దేశవ్యాప్తంగా గౌతమ్ అదాని అవినీతి అంశం పైన చర్చ జరుగుతుంది. ఈరోజు పార్లమెంటు ఉభయ సభలలో వ్యవహారంపైన చర్చ జరపాలని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పట్టుపట్టి రచ్చ చేశాయి. అదానీ విషయంలో రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం ఇక ఇదే సమయంలో అదానీ వ్యవహారంలో తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. అదానీ గ్రూప్ పై ఉన్న తాజా వివాదాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే అదానీ వ్యవహారంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ సర్కార్

## సామర్థ్యం లేని డెయిరీల నుంచి
# నెయ్యి కొనుగోళ్లు

- కల్తీ నెయ్యిపై సిట్ చేతికి కీలక పత్రాలు స్వాధీనం
- శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు నెయ్యి సరఫరా చేసిన డెయిరీలకు వెళ్లి విచారించిన సిట్ సభ్యులు
- 13గంటల పాటు ఏఆర్ డెయిరీలో సోదాలు

2



**తిరుపతి-నవభూమిబ్యూరో**

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం పై సిట్ విచారణ వేగంగా సాగుతోంది. ఇప్పటికే సిట్ ప్రాథమిక సమాచారం సేకరించింది. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు నెయ్యి సరఫరా చేసిన సంస్థలకు సిట్ సభ్యులు వెళ్లారు. వైష్ణవి, ఏఆర్ డెయిరీ, చెన్నై ల్యాబ్‌లో బృందా లు విచారణ చేసాయి. అన్ని కోణాల్లో వివరాలు సేకరించారు. రెండు డెయిరీల నుంచీ కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఏఆర్ డెయిరీలో 13 గంటల పాటు సోదాలు అవసరమైన సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. కీలక సమాచారం కల్తీ నెయ్యి గుట్టు రట్టు చేయటానికి సిట్ రంగంలోకి దిగింది. సిట్ లోని డీఎస్పీలు ముందుగా నెయ్యి సరఫరా చేసిన సంస్థల్లో విచారణ ప్రారంభించారు. సిట్ లోని ఒక బృందం వైష్ణవి డెయిరీకి, మరో బృందం తమిళనాడులోని దిండుగల్‌కు చెందిన ఏఆర్

## జీహెచ్‌ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు
# రద్దు!



- సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం

2

# ఇక వర్మ వంతు

- సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో
- రాంగోపాల్ వర్మ అరెస్టుకు రంగం సిద్ధం
- హైదరాబాద్‌లోని వర్మ ఇంటికి పోలీసులు
- శంషాబాద్‌లోని ఫార్మ్ హౌజ్‌లోనూ సోదాలు
- వర్మ మాయం..సెల్ ఫోన్ స్విచ్ఛాప్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్‌పై తాను తీసిన వ్యూహం చిత్రం ప్రమోషన్ లో భాగంగా

# మాజీ ఎమ్మెల్యే రామ చంద్రారెడ్డి మృతి

- మాజీ సీఎం కేసీఆర్‌కు సమకాలికుడు
- 1983లో టీడీపీ నుంచి విజయం
- దొమ్మాట నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం



**సిద్దిపేట-నవభూమి బ్యూరో**

టీడీపీ మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని

2లో

# రోడ్డు ట్యాక్స్ భారం!

- చాలా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానంపై అధ్యయనం
- సర్కార్‌కు ఎక్కువగా ఆదాయం వచ్చే మార్గాల అన్వేషణ
- రోడ్ ట్యాక్స్ పెంచే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం
- పెట్రోల్, డీజిల్‌తో నడిచే నూతన వాహనాలకు ట్యాక్స్ భారం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో వాహనదారులకు షాక్ ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వం రెడీ అయింది. చాలా రాష్ట్రాలలో రవాణాశాఖ ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తున్న క్రమంలో ఆయా రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను స్టడీ చేసిన తెలంగాణ అధికారులు తెలంగాణ రాష్ట్రంలోనూ ఆ విధానాలను అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ట్యాక్స్ పెరిగే అవకాశం ఉంది. దీంతో వాహనదారుల జేబులకు చిల్లుపడే అవకాశం కూడా ఉంది.

## జాతీయ స్థాయిలో
# పవన్‌కి కీలక పదవి?

- మహారాష్ట్ర ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా పవన్ కళ్యాణ్
- షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, డేగులూర్, భోకర్ ప్రాంతాల్లో పవన్ ప్రచారంతో బీజేపీ గెలుపు
- మరాఠా గడ్డపై పవన్‌కు విపరీతమైన జనాదరణ
- తర్వాత జరగనున్న తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

దేశవ్యాప్తంగా పులు రాష్ట్రాల్లో తెలుగు ఓటర్లు గణనీయంగా కనిపిస్తారు. ముఖ్యంగా దక్షిణాదిన వివిధ రాష్ట్రాల్లోని పలు సెగ్మెంట్లలో ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. అటు చూస్తే తెలుగురాష్ట్రాల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్‌కళ్యాణ్‌కి బాషారహితంగా అభిమానులకు కొదవలేదు. ఆ క్రమంలో బీజేపీ, జనసేన అధ్యక్షుడ్ని తన ట్రంప్ కార్డుగా మార్చుకుంటుందా? సనాతన ధర్మ సూత్రాలతో దేశవ్యాప్తంగా ఫోకస్ అవుతున్న జనసేనాని ఎన్డీఏ కూటమికి స్టార్ క్యాంపెయిన్ కానున్నారా? మొన్న తెలంగాణ నిన్న ఆంధ్రప్రదేశ్‌లో పవర్ చూపించి.. మహారాష్ట్ర ప్రచారంలో సత్తా చాటుకున్న ఏపీ డిప్యూటీ సీఎం నెక్స్ట్ టార్గెట్ ఏంటి?
మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి సారథ్యంలోని మహాయుతి- ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించింది. ఈ విజయంలో జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్రను తప్పకుండా ఒప్పుకోవాల్సిందే. పవన్ ప్రచారం చేసిన షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, డేగులూర్, భోకర్ లాంటి చోట్ల అధిక స్థానంలో బిజెపి కూటమి గెలుపొందింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. ఆయా ప్రాంతాల్లో పవన్ సభలకు ప్రజలు స్వచ్ఛంధంగా పోటెత్తారు. మరాటా గడ్డపై తెలుగు ప్రజల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట్ల పవన్ ఇమేజ్ ఏంతో మహా ఫలితాలతో వెల్లడైంది.
ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తన ఇమేజ్‌తో జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ సాధించి యావత్తు దేశం దృష్టిని ఆకర్షించిన

# రోజా అరెస్టుకు రంగం సిద్ధం

- మాజీ మంత్రి ఆర్కే రోజా నిర్వాకాలపై సర్కార్ నజర్
- ఆమె శాఖలోని అవకతవకలు ఒక్కొక్కటి బయటికి..
- మంత్రిగా ఉన్న సమయంలో వివాదాల మయం
- టూరిజం శాఖ నుంచి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు స్కాం
- ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమంలో సైతం అవినీతి ఆరోపణలే..

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

మాజీమంత్రి ఆర్కే రోజా మరోసారి వార్తల్లోకి ఎక్కారట. ఆమె గతంలో పనిచేసిన పర్యాటక శాఖలోని అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకు రావటంతో ఆ శాఖ ఇమేజ్ దెబ్బతిందనే వార్తలు గుప్పుమంటున్నాయి. 2019లో ఎమ్మెల్యేగా గెలిచాక.. రోజాకు APIIC ఛైర్మన్‌గా రెండున్నర సంవత్సరాలు అవకాశాన్ని జగన్ కల్పించారు. అనంతరం రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గాన్ని మార్చిన జగన్ రోజాకు టూరిజం, క్రీడాశాఖ మంత్రిగా ప్రమోషన్ ఇచ్చారు. ఇంత అవకాశం ఉన్నా.. రోజా.. తన పదవీ కాలంలో అటు నియోజకవర్గానికి గానీ.. ఇటు రాష్ట్రానికి కానీ.. తన శాఖ ద్వారా ప్రగతి చూపలేదనే విమర్శలను మూటగట్టుకున్నారట.
మంత్రి హయాంలో మేడమ్.. తిరుమలకు దర్శనానికి రావడం.. బయటకు వచ్చిన తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడటం తప్ప చేసిందేమీ లేదనే వాదనలు.. సొంత పార్టీలోనే వినిపించాయట. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే కేసులు పెట్టాలని ఏకంగా పాలక మండలి సమావేశంలో తీర్మానం పెట్టేంత పరిస్థితి వచ్చిందంటే.. పరిస్థితి అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.
దీనికి తోడు ఆమె వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ గొల్ల మండపం వద్ద శిలువ ధరించటమే కాకుండా.. దానిని ఆలయం ఎదుట ప్రదర్శించినా కనీసం దీనిని ఖండించలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు టూరిజంశాఖ మంత్రిగా.. తిరుపతిలోని శ్రీవారి పాదాల చెంత టూరిజం కార్యాలయంలో.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని వివాదాలకు కేంద్ర బిందువు అయ్యారనే

# నేటి అర్ధరాత్రి నుంచి 108 ఉద్యోగుల సమ్మె

- పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ
- కొద్ది రోజులు సిబ్బంది నిరసన కార్యక్రమాలు
- ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవటంతో ఒక రోజు నిరాహార దీక్ష
- 15 డిమాండ్లతో సమ్మె బాట పట్టిన ఉద్యోగులు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

అత్యవసర సేవలైన 108 సిబ్బంది సమ్మెకు దిగుతున్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ కొద్ది రోజులు సిబ్బంది నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. అయినా, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవటంతో ఒక రోజు నిరాహార దీక్ష చేసిన ఉద్యోగులు ఇక సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు. 15 డిమాండ్లతో ఉద్యోగులు సమ్మ బాట పట్టారు. జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. %ూణ%

# మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థిని శైలజ



**కుమ్రం భీం ఆసిఫాబాద్-నవభూమి:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి( గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి( %వాష్ఘుఅశ్రీఖయఖ ఎఅవం%) చెందింది. అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు. వీరిలో ఇద్దరు కోలుగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువు ల రోదనలు మిన్నంటాయి. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి.




## రోడ్డుపైనే లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారి



**పెద్దపల్లి-నవభూమి:** రూ. 20 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ ఏసీబీకిపట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే..ఓ బిల్లు విషయంలో కాంట్రాక్టర్‌ను నుంచి ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో చేసేదిలేక సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ రూ.20 వేలు అందజేశారు. అక్కడే మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. అలాగే నీటిపారుదల శాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమ్మాయి కోసం తల పగలకొట్టుకున్న యువకుడు.. హాస్పిటల్‌లో చేర్పించిన పోలీసులు




**వరంగల్-నవభూమి:** అమ్మాయి కోసం ఓ యువకుడు తల పగలకొట్టుకున్న సంఘటన వరంగల్‌(జిల్లాలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే..వరంగల్ ఎంజీఎం చౌరస్తాలో ఓ యువకుడు ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని గోడకు కొట్టుకొని తల పగలకొట్టుకున్నాడు. ఎవరు చెప్పినా వినక పోవడంతో, అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దుందుభి నదిలో అరుదైన చేపలు.. మత్స్యకారుడి పంట పండింది..!





**నాగర్ కర్నూల్-నవభూమి:**నాగర్ కర్నూల్ జిల్లాలో ఓ మత్స్యకారుడి వలకు అరుదైన చేపలు చిక్కాయి. కృష్ణా ఉపనది అయిన దుందుభి నదిలో వేటకు వెళ్లిన ఓ జాలరికి రెండు అరుదైన చేపలు దొరికాయి. ఉప్పునుంతల మండలం కంసానిపల్లి సమీపంలోని దుందుభి నదిలో చీమర్ల మణిందర్ అనే జాలరి చేపల వేటకు వెళ్లాడు. తోటి మత్స్యకారులతో కలిసి నదిలో వల విసరగా.. అతడి వలకు రెండు అరుదైన చేపలు చిక్కాయి. వాటిలో ఒకటి పాము ఆకారంలో ఉండగా.. మరొకటి శరీరంపై మచ్చలు, మచ్చలుగా కనిపించింది. పాము ఆకారంలో ఉన్న మలగమేను కాగా.. మరొకటి చెన్నై మెరీనా బీచ్‌లో కనిపించే డెవిల్ ఫిష్‌గా గుర్తించారు.ఇందులో మలగమేను చేప అరుదుగా లభిస్తుందని తోటి జాలరులు చెబుతున్నారు. దీని విలువ చాలా ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. అరుదైన ఈ చేపను ఔషదాల తయారీలో ఉపయోగిస్తారని అంటున్నారు. మలగమేను చేప 2.25 కేజీలు ఉన్నట్లు వెల్లడించారు. ఇదే ప్రాంతంలో గత నాలుగేళ్ల క్రితం మలుగమేను చేప లభించినట్లు మత్స్యకారులు వెల్లడించారు. చాలా అరుదుగా మాత్రమే ఈ చేపలు వలలకు చిక్కుతాయని అంటున్నారు. దీని విలువ దృష్ట్యా మత్స్యకారుడి పంట పండిందని చర్చించుకుంటున్నారు. అరుదైన రెండు రకాల చేపలు ఒకేసారి దొరకడంతో వాటిని స్థానికులు చాలా ఆసక్తిగా తిలకించారు.

## సామర్థ్యం లేని డెయిరీల నుంచి నెయ్యి కొనుగోళ్లు

**(1వపేజీ తరువాయి)**డెయిరీకి, ఇంకోటి చెన్నైలోని ఎస్ఎంఎస్ ల్యాబ్ లో విచారణ చేసాయి. ఇదే సమయంలో.. టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఆర్ డెయిరీ పైన ప్రత్యేకంగా టీం సభ్యులు ఫోకస్ చేసాయి. తాము సరఫరా చేసిన నెయ్యి నాణ్యమైనదిగా పేర్కొంటూ జారీ చేసిన సర్టిఫికెట్‌ను సమర్పించడం పైన సిట్ ప్రత్యేకంగా విచారణ చేస్తోంది. "పవిత్ర తిరుపతిలో %-%ముంతాజ్%-% హోటల్స్‌పై తేల్చేసిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు" సంస్థల్లో విచారణ నెయ్యి తయారీ కి అమలు చేస్తున్న నాణ్యతా ప్రమాణాలు..పరీక్షించే పరికరాలు నెయ్యి సాంద్రత, నాణ్యతను గుర్తించిన నిపుణులు ఎవరు? ఎస్ఎంఎస్ ల్యాబ్ నుంచి బయట ఎక్కడికైనా నమూనా లు పంపించి టెస్టులు చేయించి రిపోర్టులు తెప్పిస్తున్నారా.. వంటి అంశాల పైన సిట్ సభ్యులు ఆరా తీస్తున్నారు. ఏఆర్ డెయిరీ నెయ్యి నాణ్యతను పరీక్షించి, సర్టిఫికెట్ జారీ చేసిన ల్యాబ్ నిపుణుల గురించి పూర్తి సమాచారం సేకరిస్తున్నారు. అధికారుల బృందాల్లో ఒకటి వైష్ణవి డెయిరీలో, మరొకటి దిండుగల్‌లోని ఏఆర్ డెయిరీలో తనిఖీలు నిర్వహించాయి. ఈ డెయిరీల్లో ఉత్పత్తి సామర్థ్యం.. ప్రాసెస్ విధానం.. పాల నుంచి ఎంత శాతం వెన్న తీస్తున్నారనే కోణంలోనూ విచారణ సాగిస్తున్నారు. కీలక సమాచారం అసలు ఈ సంస్థలే నేరుగా టీటీడీకి నెయ్యి ఉత్పత్తి చేస్తున్నాయా అనేది ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. ఇతర డెయిరీల నుంచి సేకరించి పంపుతున్నాయనే ఆరోపణల పై నిగ్గు తేల్చేందుకు వివరాలు సేకరిస్తున్నారు. టీటీడీకి నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం వైష్ణవి డెయిరీకి లేదని సిట్ బృందం ప్రాథమిక పరిశీలనలో గుర్తించినట్లు చెబుతున్నారు. దీంతో, ఆ డెయిరీకి సంబంధించిన కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## సికింద్రాబాద్‌లో విషాదం.. గొంతులో చపాతీ రోల్ ఇరుక్కుని విద్యార్థి మృతి.. ఈ తప్పులు అస్సలు చేయొద్దు



**హైదరాబాద్-నవభూమి:**సికింద్రాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. చపాతీ రోల్ గొంతులో ఇరుక్కుని ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విరాన్ జైన్ అనే విద్యార్థి టివోలి థియేటర్ సమీపంలోని ఓ ప్రైవేట్ స్కూలులో ఆరో తరగతి చదువుతున్నాడు. రోజూలాగే సోమవారం స్కూలు వచ్చిన విరాన్ జైన్.. లంచ్ కోసం చపాతీ రోల్ వెంట తెచ్చుకున్నాడు. అయితే మధ్యాహ్న భోజనం సమయంలో చపాతి రోల్ తింటుండగా.. అది కాస్తా గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో శ్వాస ఆడక విరాన్ జైన్ ఇబ్బంది పడ్డాడు. పక్కనున్న విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే దగ్గర్లోకి ఓ ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే విద్యార్థి చనిపోయాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరోవైపు చికెన్ ముక్క చిక్కుకుపోయి.. ఇడ్లీ గొంతులో ఇరుక్కుని వ్యక్తులు చనిపోయిన ఘటనలు ఈ మధ్యకాలంలో చూస్తూనే ఉన్నాం. అక్టోబర్ నెలాఖర్లో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో దోసె గొంతులో ఇరుక్కుని ఓ వ్యక్తి మృతి చెందిన సంగతి కూడా తెలిసిందే. వెంకటయ్య అనే వ్యక్తి మద్యం సేవించిన అనంతరం దోసె తిటుండగా.. అకస్మాత్తుగా అది గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో ఊపిరాడక ఇబ్బందులు పడిన వెంకటయ్య.. కొద్దిసేపటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే వెంకటయ్య చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అయితే చికెన్, మటన్ ముక్కలు గొంతులో చిక్కుకుపోవటం సహజం. కానీ మెత్తగా ఉండే దోసె, ఇడ్లీ, చపాతీలు కూడా ఇరుక్కుపోయి వ్యక్తులు చనిపోవటం చర్చనీయాంశమైంది.

మయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెప్తున్నారు. గొంతులో ఇరుక్కుంటే ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఆహారాన్ని తినేందుకు ప్రయత్నించడం.. లేదా తింటూ మాట్లాడటం కారణంగా ఆహారం ఇరుక్కునే అవకాశం ఉందంటున్నారు. సాధారణంగా ఆహారాన్ని మింగేటప్పుడు శ్వాసనాళం మూసుకుపోతుందని.. కానీ వేగంగా తినేందుకు ప్రయత్నించడం లేదా తింటూ మాట్లాడేటప్పుడు శ్వాసనాళం మూసుకునే అవకాశం ఉండదని చెప్తున్నారు. దీంతో ఆహారం శ్వాసనాళంలో చిక్కుకుపోయి..ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది వస్తుందన్నారు. ఊపిరి ఆడకపోతే శరీరంలో ఆక్సిజన్ కొరత తలెత్తుతుందని.. మరీ ఎక్కువసేపు ఊపిరి ఆడకపోతే చనిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## జీహెచ్‌ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు షాక్.. భూకేటాయింపులు రద్దు చేసిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్-నవభూమి:**అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాలు కేటాయించింది. అయితే, తాజాగా జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సొసైటీల భూ కేటాయింపులను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా తీర్పునిచ్చింది.

జీహెచ్ఎంసీ పరిధిలోని హౌసింగ్ సొసైటీలకు ప్రస్తుత, గత ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు చెలికాని అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. భూ కేటాయింపులను రద్దు చేస్తూ తుది తీర్పును వెలువరించింది. ప్రభుత్వానికి సొసైటీలు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో భూకేటాయింపులపై సందిగ్ధత నెలకొంది. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ (మ్యాక్) హౌసింగ్ సొసైటీ ప్రతినిధులకు పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాల భూమికి రేవంత్ ప్రభుత్వం కేటాయించింది. సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ అందజేశారు. ఉమ్మడి ఏపీలో సీఎం వైఎస్సార్ హయాంలో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీకి ఇళ్ల స్థలాల కోసం 70 ఎకరాల భూమిని కేటాయించారు. అయితే 2008 మార్చిలో నిజాంపేట్‌లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్‌లో 38 ఎకరాలను జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించారు.కాగా నిజాంపేటలోని 32 ఎకరాల స్థలం సొసైటీ ఆధీనంలో ఉండగా.. పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాలకు సంబంధించిన ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అర్హులైన వారికి అందజేశారు. అయితే తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన ఈ భూముల విషయమై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## అదానీ పైసలొద్దు

**(1వపేజీ తరువాయి)**ఆదానీతో కొన్ని ఒప్పందాలు కుదుర్చుకుందని, బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ పైన తీవ్ర విమర్శలు చేస్తుంది. అదానీ వ్యవహారంపై రేవంత్ రెడ్డి స్పందన కాంగ్రెస్ హై కమాండ్‌కు తెలియకుండానే ఆదానితో ఒప్పందాలు జరిగాయా అంటూ ప్రశ్నిస్తోంది. తెలంగాణ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా స్పందిస్తూ సంచలన విషయాలను వెల్లడించారు. అదానీ వ్యవహారానికి సంబంధించి చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అయితే స్కిల్ యూనివర్సిటీ కోసం విరాళాలు సేకరించామని చాలా మంది విరాళాలు ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ విరాళం నిరాకరణ.. లేఖ రాశామన్న రేవంత్ అందులో భాగంగానే 100 కోట్ల రూపాయలు అదాని స్కిల్ యూనివర్సిటీ కోసం ఇస్తామని తెలిపారని, అయితే అదాని నుండి ఆ నిధులను నిరాకరిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అదానీ డబ్బు తెలంగాణ రాష్ట్రానికి వద్దని, ఆయన ఇచ్చే 100 కోట్ల రూపాయలను నిరాకరిస్తూ ఆదానికి లేఖ రాశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిణామాలతో నిర్ణయం తీసుకున్నామన్న రేవంత్ స్కిల్ ఇండియా యూనివర్సిటీ కోసం ఏ సంస్థ నుండి తాము ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, అందులో అదానీ నుంచి కూడా ఒక్క రూపాయి తీసుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదానీపై కేసు గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని తాము ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆదానీతో తెలంగాణాకు సంబంధం లేదన్నారు.' ఢిల్లీ పర్యటనపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇదే సమయంలో కొంతమంది తన ఢిల్లీ పర్యటన పైన పదేపదే వ్యాఖ్యలు చేస్తున్నారని తాను ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను లాలూచీ పనులు చేయడం కోసం ఢిల్లీ వెళ్లడం లేదని, రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టుకోవడానికి ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్తానన్నారు. మీ కడుపు మంట, దుఃఖం తనకు తెలుసు అంటూ రేవంత్ రెడ్డి ప్రత్యర్థి పార్టీల నేతలకు కౌంటర్ ఇచ్చారు. ఇక బీఆర్ఎస్ హయాంలో అదానీతో చాలా ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి .అదానికి కాంట్రాక్టులు, భూములు ఇచ్చింది వాళ్లేనని టార్గెట్ చేశారు.

## రోజా అరెస్ట్‌కు రంగం సిద్ధం

**(1వపేజీ తరువాయి)**అపవాదనూ మూటగట్టుకున్నారని సొంత పార్టీలోనే చర్చ సాగిందట. దీనికి తోడు ఆమె మంత్రిగా ఉన్న సమయంలో ఏడు కొండల కింద ముంతాజ్ అనే స్టార్ హోటల్‌కు అనుమతులు మంజూరు చేసి మరో వివాదంలో రోజా ఇరుక్కున్నారట. అన్నింటికంటే మరో వివాదం ఆమెపై ఉందని పొలిటికల్ వర్గాల్లో చర్చసాగుతోందట. తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి.. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన టూరిజం శాఖకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను.. ప్రతిరోజూ 3వేల500 కేటాయించే వారు. ఎక్కువగా తమిళనాడు, కర్ణాటక భక్తులు వచ్చే వారట. దీంతో ఏపీ టూరిజం అనేక అక్రమాలకు పాల్పడిందని విజిలెన్స్.. రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో బయటపడిందట.

## తేలని మహా సీఎం?

**(1వపేజీ తరువాయి)**తెలుస్తోంది. ఒకవేళ.. ఆ దిశగా నిర్ణయం తీసుకుంటే మాత్రం రాజకీయ సంచలనంగా మారుతుందని చెబుతున్నారు. తమ పార్టీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి.. డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ ను మరోసారి ఉప ముఖ్యమంత్రి పదవికి ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. సోమవారం జరిగే మహాయుతి ఎమ్మెల్యేల భేటీ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తునారు. ఈ సమావేశంలోనే తదుపరి సీఎం ఎవరన్న దానిపై క్లారిటీ వస్తుందని చెప్పక తప్పదు. ప్రస్తుత అసెంబ్లీ గడువు మంగళవారంతో ముగియనుండటం తో.. ఈ రోజు సీఎం ఎవరన్న దానిపై తేల్చేస్తా రని.. అధికారిక ప్రకటన వెలువడుతుందని చెబుతున్నారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం మంగళవారం వాంఖడే స్టేడియంలో జరగనున్నట్లు తెలుస్తోంది. ఏమైనా ఈ రోజు సాయంత్రానికి మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై క్లారిటీ వస్తుందని చెప్పక తప్పదు.

## జాతీయ స్థాయిలో పవన్‌కి

**(1వపేజీ తరువాయి)**పవన్ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు అవతల పవన్ చరిష్మా పైఎవరికైనా సందేహాల్లాంటివి ఉంటే అవన్నీ మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో తుడిచిపెట్టుకుపోయాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర మొదలుకుని కింద ఉన్న దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీకి ప్రధాన ప్రచార అస్త్రంగా మారారు.

మహారాష్ట్ర మిషన్ పూర్తి కావడంతో పవన్ చరిష్మా ను వాడకుని దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించేందుకు బిజెపి పెద్దలు రెడీ అవుతున్నట్లు చెప్తున్నారు. వారి కళ్ళ ముందు ఉన్న నెక్ట్స్ బిగ్ మిషన్ "తమిళనాడు" మరో ఏడాదిన్నర లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. బిజెపీకి, సంఘపరివార్‌కు తమిళనాడు ఎప్పుడూ కొరకని కొయ్యే. అక్కడ రాజకీయమంతా డీఎంకే, అన్నా డీఎంకే ల మధ్యే నడుస్తుంటుంది. అక్కడ బీజేపీ పునాదులు ఏర్పాటు చేసుకోవడానికి కూడా తమిళనాట ప్రజలు అవకాశం ఇవ్వడంలేదు. రాజకీయ దిగ్గజాలు కరుణానిధి, జయలలితల అస్తమయం తరువాత పరిస్థితులు కొంత మారాయి. దాంతో వచ్చే ఎన్నికల్లో బిజెపి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపడానికి శతవిధాల ప్రయత్నిస్తోంది.తమిళనాడు అసెంబ్లీలో 234 సీట్లు ఉన్నాయి. అక్కడ విజయానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ 118. గత ఎన్నికల్లో డీఎంకే పార్టీ సోలోగా 133 సాధించింది. అంత బలంగా ఉన్న డీఎంకేను ఢీ కొట్టడం అంత సామాన్యమైన పని కాదు. ఇలాంటి తరుణంలో కాషాయ నేతలకు కనిపిస్తున్న ఏకైక ఆప్షన్ పవన్ కళ్యాణ్ మాత్రమే అంటున్నారు.

పవర్‌స్టార్‌గా పవన్‌ను తమిళులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరంలేదు సనాతన ధర్మం బేస్ చేసుకుని పవన్ చేసిన తమిళ రాజకీయ ప్రసంగాలు, ఉదయనిధి స్టాలిన్ ను టార్గెట్ చేస్తూ ఇచ్చిన స్టేట్మెంట్లు తమిళనాట బాగా వైరల్ అయ్యాయి. అలాగే తమిళనాడులో తెలుగు జనాభా కూడా ఎక్కువే. ఇలాంటి పరిస్థితుల్లో మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని హిట్ కొట్టడంతో.. ఆయన్ని స్టార్ క్యాంపెయినర్‌గా తమిళనాడులో దించడానికి బీజేపీ రెడీ అవుతున్నారంట.

## ఇక వర్మ వంతు

**(1వపేజీ తరువాయి)**చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పై ఎక్స్‌లో వరుసగా పోస్టులు పెట్టిన టాలీవుడ్ దర్శకుడు రాంగోపాల్ వర్మ కు ఇప్పుడు కష్టాలు తప్పడం లేదు. ప్రకాశం జిల్లా మద్దిపాడులో ఈ వ్యవహారంపై దాఖలైన ఫిర్యాదుతో పోలీసులు ఆయన్ను విచారణకు రావాలని గతంలో నోటీసులు ఇవ్వగా రాలేదు. దీంతో ఇవాళ రావాలని మరోసారి నోటీసులు పంపారు. ఆ లోపు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో వర్మ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై ప్రకాశం జిల్లా మద్దిపాడులో నమోదైన కేసులో విచారణ కావాలని గతంలో హైదరాబాద్ కు వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కానీ విచారణకు రాకుండా లాయర్ ను పంపిన వర్మ.. నాలుగు రోజుల సమయం ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన పోలీసులు ఆరు రోజుల సమయం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ గతంలో లాయర్ ను పోలీసుల వద్దకు పంపిన వర్మ.. అదే రోజు హైకోర్టులో బెయిల్ పిటిషన్ కూడా వేయించారు. "ఏపీ పోలీసులకు రాంగోపాల్ వర్మ షాక్-ఇక అరెస్టా? బెయిలా?" ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని గతంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించిన రాంగోపాల్ వర్మకు షాక్ తప్పలేదు. వర్మ అరెస్టు కాకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు అప్పట్లో స్పష్టం చేసింది. అయితే విచారణకు పిలిచి అరెస్టు చేస్తారనే భయంతో ఈసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో విచారణకు రాలేనని ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులకు వర్మ సమాచారం ఇచ్చారు. దీంతో హైకోర్టు బెయిల్ తీర్పు ఆధారంగా వర్మపై తదుపరి చర్యలు ఉండే అవకాశముందని భావించారు. కానీ పోలీసులు ఇవాళ వర్మ అరెస్టు కోసం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

## రోడ్డు ట్యాక్స్ భారం!

**(1వపేజీ తరువాయి)**పక్క రాష్ట్రాలలో రవాణా శాఖ ఆదాయంపైన అధ్యయనం తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే నూతన వాహనాలకు విధించే రోడ్డు ట్యాక్స్ పెంచాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే దీనిపైన కసరత్తు ప్రారంభించిన అధికారులు పక్క రాష్ట్రాలలోని రవాణా శాఖలో వస్తున్న ఆదాయంపైన అధ్యయనం చేశారు. వాహనాలకు రోడ్ ట్యాక్స్ పెరిగే అవకాశం పక్క రాష్ట్రాలలో వాహనాల ద్వారా వస్తున్న ఆదాయం, రిజిస్ట్రేషన్ విధానం తదితర అంశాలపైన అధ్యయనం చేసి దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘానికి ఇవ్వడానికి సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. ఒకవేళ రోడ్డు టాక్స్ పెంచితే లక్ష రూపాయల కంటే ఎక్కువ ధరలు ఉన్న బైకులు, 10 లక్షల కంటే ఎక్కువ విలువైన కార్లకు రోడ్డు టాక్స్ పెరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. రోడ్ ట్యాక్స్ పెంచితే ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశం తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు టాక్స్ పెరిగే అవకాశం ఉన్నా, అది ఇతర రాష్ట్రాల కంటే తక్కువగానే ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం రోడ్డు టాక్స్ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి సుమారు 7000 కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. ఒకవేళ రోడ్డు టాక్స్ పెంచితే 8,000 కోట్ల రూపాయల నుంచి 9000 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మృతి

**(1వపేజీ తరువాయి)** ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. రామచంద్రారెడ్డి సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామానికి చెందినవారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉండగా ప్రస్తుతం వారి వద్దనే హైదరాబాద్ లో ఉంటున్నారు. దుబ్బాక ఒకప్పుడు దొమ్మాట నుండి 1983లో టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అదే సమయంలో మాజీ సీఎం కేసీఆర్ సిద్దిపేట నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. దీంతో కేసీఆర్‌కు రామచంద్రారెడ్డి రాజకీయ సమకాలికుడిగా చెబుతుంటారు.

మాజీ ఎమ్మెల్యే మృతిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం ప్రకటించారు. 19883-88లో అప్పటి దొమ్మాట నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు నేటితరం రాజకీయ నాయకులకు ఎంతో స్ఫూర్తి అని కొనియాడారు, ఎమ్మెల్యే అయినా తుదిశ్వాస వరకు సాధారణ జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. ఆయన ప్రజాసేవకు పరితపించారని, నియోజకవర్గ ప్రజల్లో ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని చెప్పారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేటి అర్ధరాత్రి నుంచి 108

**(1వపేజీ తరువాయి)**కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి సమ్మె ప్రారంభం కానుంది. తమ సమస్యల పరిష్కారం కోసం అనేక రకాలుగా ప్రభుత్వానికి నివేదించినా స్పందన లేదని 108 అంబులెన్సు ల సిబ్బంది వాపోతున్నారు. సమ్మె నోటీసు గడువు ఈ రోజుతో ముగియనున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్చలు జరగలేదు. దీంతో, ఈ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగాలని నిర్ణయించారు. 108 సిబ్బంది విజయవాడ ధర్నా చౌక్?లోఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వానికి తమ సమస్యలు పరిష్కరించాలని 15 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు కొద్ది రోజుల క్రితం ఇచ్చామని చెప్పారు. "ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు విఫలం- రేపటి నుంచే ఉద్యోగుల నిరవధిక సమ్మె..!!" తమ ఆందోళన గురించి వివరిస్తూ సమ్మె నోటీసు ఇచ్చి 14 రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 108 ఉద్యోగుల నిర్వహణ బాధ్యత ప్రైవేట్ వారికి ఇవ్వకుండా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. 108 లో పని చేసే సిబ్బందికి ఎనిమిది గంటల పని, మూడు షిఫ్టులుగా చేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ సమస్యల ను పరిష్కరించకపోతే నేటి అర్ధరాత్రి నుంచి సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. సమ్మెకు వెళ్తే జరిగే ప్రాణ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. దీంతో, అత్యవసర సేవలుగా ఉన్న 108 సేవలకు అంతరాయం కలగకుండా.. సిబ్బందిని సమ్మెలోకి వెళ్లకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది కీలకంగా మారుతోంది.

## రేవంత్ మంత్రివర్గంలోకి ఆ నలుగురు

**(1వపేజీ తరువాయి)**రేవంత్ కు ఢిల్లీ నేతలు సూచించారు. దీంతో, ఈ నెల 29న మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. కీలకమైన హోం శాఖను సీతక్కను ఇవ్వనున్నారు. అదే విధంగా విద్యా శాఖ మంత్రివర్గంలోకి కొత్తగా వచ్చే వారిలో ఒకరికి కేటాయిస్తారని తెలుస్తోంది. ఇక.. రాష్ట్రంలో పెండింగ్ హామీల అమలు పైన ఇప్పటికే ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిం ది. ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. పెన్షన్ పెంపు పైన ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కూర్పు - మార్పు లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముదిరాజ్‌లకు ప్రాతినిథ్యం కల్పించేందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిగా చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారు. మంత్రివర్గ విస్తరణలో శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌ల పేర్లు ఖరారైనట్లు తెలుస్తోంది. అదే విధంగా.. నిజామాబాద్ నుంచి సీనియర్ నాయకుడు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరు సైతం బాగా వినిపిస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలో మైనార్టీల నుంచి ఎవరూ లేరు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం 26 । నవంబర్ । 2024

## పార్లమెంట్‌కు వెళ్లాలి.. బెయిలివ్వండి.. ఢిల్లీ కోర్టుకు ఇంజినీర్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉగ్రవాదులకు సహకరించిన కేసులో అరెస్టై జైల్లో ఉన్న అవామీ ఇత్తేహాద్ పార్టీఅధ్యక్షుడు, జమ్ముకశ్మీర్ లోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ ఇంజినీర్ రషీద్ మధ్యంతర బెయిల్ కోసం ఢిల్లీ కోర్టు ( ను ఆశ్రయించారు. ఆ మేరకు ఆయన కోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నారు.ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయని, ఆ సమావేశాల్లో పాల్గొని నా నియోజకవర్గ ప్రజల సమస్యలపై మాట్లాడటం కోసం తనకు బెయిల్ మంజూరు చేయాలని రషీద్ తన దరఖాస్తులో కోరారు. గత పార్లమెంట్ సమావేశాలకు కూడా తనకు బెయిల్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. అయితే రషీద్ ప్రస్తుతం జైల్లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున కోర్టు ఆ సంస్థ వివరణ కోరింది.ఇంజినీర్ రషీద్‌కు బెయిల్ మంజూరు విషయమై అభిప్రాయాన్ని తెలియజేయాలంటూ ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టుకు చెందిన పిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి %చీ×ూ%కు నోటీసులు ఇచ్చారు. పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్న రషీద్.. బెయిల్ కోసం చేతులు జోడించి అభ్యర్థిస్తున్నానని తన దరఖాస్తులో పేర్కొన్నారు.


## చెంపదెబ్బలు, పిడిగుద్దులు, చిరిగిన చొక్కాలు.. దారుణంగా కొట్టుకున్న వ్యాపారులు



**లక్నో-నవభూమి:**షాపు బయట వస్తువులు ఉంచడంపై కొందరు వ్యాపారుల మధ్య గొడవ జరిగింది. ఘర్షణ పెరుగడంతో ఇది హింసాత్మకంగా మారింది. ఈ నేపథ్యంలో వ్యాపారులు ఒకరినొకరు కొట్టుకున్నారు. చొక్కాలు చించుకోవడంతోపాటు చెంపదెబ్బలు, పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఔరైయాలో ఈ సంఘటన జరిగింది. భోలే మందిర్ సమీపంలో ఒక షాపు బయట వస్తువులు ఉంచడంపై అనిల్ కుమార్‌ను పక్కషాపులకు చెందిన పవన్ కుమార్, సన్నీ, లక్కీ నిలదీశారు.

కాగా, వారి మధ్య వాగ్వాదం ముదరడంతో ఘర్షణకు దారి తీసింది. దీంతో ఆ వ్యాపారులు ఒకరినొకరు కొట్టుకున్నారు. చెంపదెబ్బలు, పిడిగుద్దులు కురిపించడంతోపాటు చొక్కాలు చించుకున్నారు. రోడ్డుపై దొర్లి ఫైట్ చేసుకున్నారు. స్థానికులు జోక్యం చేసుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది.మరోవైపు వ్యాపారి అనిల్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పవన్ కుమార్, సన్నీ, లక్కీపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 2021లో ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లో చిరు వ్యాపారుల మధ్య జరిగిన ఫైట్‌ను ఇది గుర్తు చేసింది.

## ఢిల్లీలో ఆంక్షలు సడలించేందుకు 'సుప్రీం' నిరాకరణ.. విద్యాసంస్థలు ప్రారంభించాలని అడ్వైజ్



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 ఆంక్షలను సడలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. గాలి నాణ్యత మెరుగుపడే వరకు ఆదేశాలు జారీ చేయలేమని స్పష్టం చేసింది. యాక్షన్ ప్లాన్-4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులు కోల్పోయారు. ఈ క్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని ఎన్‌సీఆర్ పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని.. ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునః ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని సుప్రీం కోర్టు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (%జూూవీ%)కి సూచించింది. ఢిల్లీలో వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. అయితే, చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 12వ తరగతి వరకు అన్ని పాఠశాలలను మూసివేశారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులను నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. ఇటీవల ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. కాలుష్యానికి పొగమంచు కూడా తోడుకావడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఈ క్రమంలో జనం శ్వాస తీసుకునేందుకు సైతం ఇబ్బందిపడ్డారు. కాలుష్యం నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## సంభాల్ హింసాకాండపై.. ఎస్పీ ఎంపీ, ఎమ్మెల్యే కుమారుడితో సహా వందలాది మందిపై కేసు



**లక్నో:-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఆదివారం జరిగిన హింసాకాండపై పోలీసులు ఏడు కేసులు నమోదు చేశారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎంపీ జియావుర్ రెహమాన్ బార్క్, స్థానిక ఎస్పీ ఎమ్మెల్యే ఇక్బాల్ మెహమూద్ కుమారుడు సోహైల్ ఇక్బాల్‌తోపాటు వందలాది మందిని నిందితులుగా పేర్కొన్నారు. బార్క్, సోహైల్ అక్కడి ప్రజలను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించినట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా, సంభాల్ ఎస్పీ కృష్ణ కుమార్ బిష్ణోయ్ ఆరోపించారు. వారిద్దరితో సహా మరో ఆరుగురిపై కేసులు నమోదయ్యాయని మీడియాతో అన్నారు. వీడియో ఫుటేజీ ఆధారంగా వందలాది మంది అల్లర్ల నిందితులను గుర్తించి అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులో ఉందని వివరించారు.కాగా, మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదు స్థలంలో గతంలో ఉన్న ఆలయాన్ని కూల్చి దానిని కట్టినట్లు ఒక వ్యక్తి ఆరోపిస్తూ స్థానిక కోర్టును ఆశ్రయించాడు. దీంతో సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. తొలుత గత మంగళవారం సర్వే చేయగా ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలకు దారి తీసింది.మరోవైపు ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో మసీదు వద్దకు చేరుకున్న సర్వే బృందాన్ని వేలాది మంది స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో ఘర్షణ జరుగడంతో స్థానికులు రాళ్లు రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు.కాగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతోపాటు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ హింసాకాండలో నలుగురు వ్యక్తులు మరణించగా 20 మందికిపైగా పోలీసులు గాయపడ్డారు.

# నేడు రోడ్లపై బిక్షాటన చేస్తోన్న టెకీ... గతమెంతో ఘనం!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎవరి జీవితాలు ఎప్పుడు ఎలా మారిపోతాయో చెప్పడం ఎవరి వల్లా కాదని అంటుంటారు! అయితే ఒకప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్నవాళ్లు నేడు పతనావస్థలో ఉన్నా.. ఒకప్పుడు అత్యంత అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నవాళ్లు నేడు అత్యంత ఉన్నత స్థానాల్లో ఉన్నా దానికి రెండు కారణాలు ఉంటాయని అంటుంటారు. ఒకటి ఎవరికి వారు చేసుకునేది కాగా.. రెండోది పరిస్థితుల ప్రభావం (ప్రకృతి) అని చెబుతుంటారు. ఈ విషయంలో రెండూ సమపాళ్లలో పనిచేస్తేనే అటు వారు ఇటు, ఇటు వారు అటు అవుతారని చెబుతుంటారు. సినిమా ఇండస్ట్రీలో అయితే... గుమ్మడి కాయ అంత టాలెంట్ తో పాటు ఆవగింజ అంత అదృష్టం కూడా ఉండాలని అంటుంటారు. ఈ క్రమంలో స్వయంకృతాపరాధానికి తోడు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడయ్యిందో ఏమో కానీ.. నిన్నటి సాఫ్ట్ వేర్ ఇంజినేర్ నేడు వీధులో బిక్షాటన చేసుకుని బ్రతుతున్న విషయం తెరపైకి వచ్చింది. %ూశ్రీంశీ =ఘుం% - నాడు ఎన్టీఆర్, నేడు బన్నీ... సిట్యువేషన్స్ రిపీట్ అవుతున్నాయా? అవును... ఒకప్పుడు జర్మనీలోనూ, తర్వాత బెంగళూరులోను ప్రముఖ టెక్ కంపెనీలో పనిచేసిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్.. నేడు అదే బెంగళూరు జయనగర వీధుల్లో బిచ్చమెత్తుకుంటున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ పరిస్థితికి కారణాలు ఒకటి తల్లి తండ్రులను, స్నేహితురాలిని కోల్పోవడం ఒకటి కాగా.. ఆ బాధలో మద్యానికి బానిసైపోవడం మరో కారణంగా చెబుతున్నారు. తాజాగా ఓ యువకుడితో సదరు వ్యక్తి పంచుకున్న అనుభవాలకు సంబంధించిన వీడియోను ఇన్ స్టాలో షేర్ చేశాడు. ఈ వీడియోలో మాట్లాడుతున్న వ్యక్తి.. ధాన్యం, తత్వశాస్త్రం, సైన్స్ మొదలైన అంశాల గురించి అనర్గళంగా మాట్లాడుతున్నారు. తల్లితండ్రులను కోల్పోవడం తనను మద్యం మత్తులోకి నెట్టిందని.. ఫలితంగా పరిస్థితులు తలకిందులు అయ్యి.. ఈ గతి పట్టిందని చెప్పుకొచ్చాడు. గెలిచిన గంటల్లోనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా ఈ సందర్భంగా స్పందించిన సదరు యువకుడు.. తాను సాయం చేయడానికి ప్రయత్నిస్తే నిరాకరించాడని అన్నారు. దీంతో.. ఎన్జీవోలను సంప్రదించినా.. పోలీసుల ప్రమేయంతోనే అతనిని మార్చడం సాధ్యమవుతుందని డాక్టర్లు అంటున్నారని

# ప్రేమ జంటలకు ఫుల్ ప్రైవసీ



**న్యూఢిల్లీ-నవభూమి:**ఏకాంతం కోసం ప్రేమ పక్షులు, కొత్త జంటలు వెతకని సేఫ్ ప్లేస్ లు ఉండవని చెబుతుంటారు. ప్రధానంగా కొత్తగా పెళ్లైన జంటలు ఉమ్మడి కుటుంబానికి చెందినవి, ఇరుకు ఇళ్లు కలిగినవి అయితే వారు.. ఈ విషయంలో మరింత ఎక్కువగా వెతుకుతారని చెబుతారు. ఇలాంటి ప్రేమ పక్షులు, కొత్త జంటల కోసం జపాన్ లో లవ్ హోటల్స్ వెలిశాయి.ఏకాంతం అనే పదానికి పరిపూర్ణ న్యాయం చేయడానికి ప్రయత్నించేలా జపాన్ దేశంలో సరికొత్త లవ్ హోటల్స్ వెలిశాయి. లవ్, జాయ్, బేబీ కిస్ వంటి పేర్లతో.. కిస్, లవ్ సింబల్స్ ఆకారంలో వెలిసిన ఈ హోటల్స్ ఇప్పుడు జపాన్ లో హాట్ టాపిక్ గా మారగా.. వీటికి ప్రేమ పక్షులు, కొత్త జంటలూ క్యూ కడుతున్నాయని అంటున్నారు. ప్రధానంగా విభిన్న ఆకృతుల్లో సాధారణ బిల్డింగ్స్ మధ్య చూడగానే గుర్తుపట్టేలా స్పెషల్ గా వీటిని నిర్మిస్తున్నారు. ఇలాంటి హోటళ్లు సుమారు 20,000కు పైగా ఉన్నాయని అంటున్నారు. అయితే... జపాన్ దేశంలో వ్యభిచారాన్ని నిషేధిస్తూ చట్టం చేసిన తర్వాత వీటి సంస్కృతి మరింత పెరిగిందని అంటున్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా... వీటిలో వ్యభిచారం ఎక్కువగా జరుగుతోందని.. అందుకే ఈ స్థాయిలో ఇవి పెరుగుతున్నాయని కొంతమంది అంటే... మరికొంతమంది మాత్రం ఈ ఆరోపణలను గట్టిగా ఖండిస్తున్నారు. అలా చేసే వారు 10% ఉంటే ఉండొచ్చు కానీ.. మిగిలిన 90%ని అలా చూడొద్దని.. ఇది ఏకాంతం కోసం చేసే ప్రయత్నమని అంటున్నారట. ! ఈ హోటళ్లు ప్రైవసీ విషయంలో చాలా కేర్ తీసుకుంటాయని అంటున్నారు. ఇందులో భాగంగా... కాస్త చీకటిగా ఉండే కారు పార్కింగ్ ప్రాంతం నుంచి ఇక్కడ ప్రైవసీ మొదలవుతుందని చెబుతున్నారు. ఇక ఇక్కడున్న సిబ్బంది కూడా తెరలు, మసకమసగా ఉన్న గాజు డోర్స్ వెనుక నుంచే సేవలందిస్తారని చెబుతున్నారు. జపాన్ వ్యాప్తంగా ఇలాంటి లవ్ హోటళ్లు సుమారు 20,000కు పైగా ఉన్నాయని అంటున్నారు. 1990 నుంచి అందుబాటులో ఉన్న ఘణాంకాల ప్రకారం ఏటా సుమారు 50 కోట్ల సార్లు ప్రేమ జంటలు వీటిని సందర్శిస్తుంటాయని అంటున్నారు. ఈ లెక్కన చూస్తే... జపాన్ లో సగం శృంలిగారం ఈ హోటల్స్ లోనే జరుగుతోందని అంటున్నారు.

# మనసు వికలం చేసే రిపోర్టు..



**న్యూఢిల్లీ-నవభూమి:**రావణకాష్ఠంలా మారిన మణిపుర్ లో కొద్ది రోజుల కిందట చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలు.. మళ్లీ ఆ రాష్ట్రంలో అశాంతిని నిద్ర లేచేలా చేశాయి. ఇటీవల కనిపించకుండా పోయిన ఆరుగురు మహిళలు.. చిన్నారులు, ఆ తర్వాత దారుణ హింసకు గురై ప్రాణాలు పోగొట్టుకున్న వైనం బయటకు రావటం.. పెద్ద ఎత్తున నిరసనలు చోటు చేసుకోవటం తెలిసిందే. ఈ ఆరు డెడ్ బాడీస్ కు చేసిన పోస్టుమార్టం రిపోర్టు తాజాగా బయటకు వచ్చింది. వీరిని అత్యంత పాశవికంగా హత్య చేసినట్లుగా రిపోర్టు వెల్లడించింది. మైతేయ్ వర్గానికి చెందిన ఆరుగురు ఈ నెల పదకొండున కిడ్నాప్ కు గురి కావటం.. ఆ తర్వాత నిర్జీవ స్థితిలో వారు దొరకటం తెలిసిందే. ఇందులో ముగ్గురు చిన్నారులు.. ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరి డెడ్ బాడీస్ నదిలో కొట్టుకు వచ్చాయి. అనంతరం ఈ మ్రతదేహాలకు అసోంలోని సిల్చర్ వైద్య కాలేజీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం.. వీరి డెడ్ బాడీస్ ను తీసుకెళ్లేందుకు బాధిత కుటుంబాల వారు నిరాకరించారు. ఈ దారుణాలకు కారణమైన వారిని శిక్షించే వరకు.. తమకు న్యాయం జరిగే వరకు తాము తీసుకెళ్లమని తేల్చారు. దారుణ హత్యకు గురైన మూడేళ్ల బాలుడితో సహా మహిళల డెడ్ బాడీస్ మీద కాల్పుల ఆనవాళ్లతో పాటు అనేకచోట్ల గాయాలు ఉన్నట్లుగా వెల్లడైంది. ఈ రిపోర్టులోని అంశాల్ని చూసినప్పుడు మనసు వికలం కావటమే కాదు.. ఇంత దారుణంగా హింసించటమా? అన్న విస్మయం వ్యక్తమవుతోంది. చిన్నారి బాలుడి కన్ను కనిపించకపోవటమే కాదు.. అతడి పుర్రెలో బుల్లెట్ గాయాలు ఉన్నట్లుగా గుర్తించారు. అంతేకాదు.. ఛాతీపై గాయాలు.. కత్తిపోట్లు.. నుదిటిపైనా గాయాలు ఉన్నట్లుగా తేలింది. బాలుడి డెడ్ బాడీ కుళ్లిన స్థితిలో దొరికింది. ఎలా మరణించారన్న విషయాల్ని వెల్లడించలేదు. ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తారని చెబుతున్నారు. పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం బాలుడి తల్లి శరీరంపై మూడు బుల్లెట్ గాయాలు ఉన్నాయని.. చిన్నారి నానామ్మ ఒంటిపై ఐదు బుల్లెట్ గాయాలు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ ఇద్దరు మహిళల ఒంటిపై పలు చోట్ల గాయాలు ఉన్నట్లుగా వైద్యులు వెల్లడించారు. మరో మహిళ.. ఇద్దరు చిన్నారుల పోస్టుమార్టం రిపోర్టులు బయటకు రాలేదు. మరింత క్రూరంగా హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. సీఎం రేవంత్ సంచలన నిర్ణయం ఇదిలా ఉండగా.. గత ఏడాది మే నుంచి ఇప్పటివరకు మణిపుర్ హింసకు 258 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. తాజా హింస నేపథ్యంలో మరిన్ని భద్రతా దళాల్ని మణిపుర్ వ్యాప్తంగా మోహరించనున్నారు. ఇప్పటివరకు 198 కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఉండగా.. మరో 90 కంపెనీల సీఏపీఎఫ్ బలగాలు రాష్ట్రానికి రానున్నట్లుగా చెబుతున్నారు. ప్రజాప్రతినిధుల ఇళ్లపై జరిగిన దాడులకు సంబంధించి ఇప్పటివరకు 32 మందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా 3 వేల ఆయుధాల్ని స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు. మొత్తంగా చూస్తే.. తాజా హింసాత్మక పరిణామాల నేపథ్యంలో మణిపుర్ లో హింసకు చెక్ చెప్పాలంటే మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందంటున్నారు.

## పోలీసులతో స్థానికుల ఘర్షణ, రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలు




**జమ్మూ:నవభూమి:** ప్రఖ్యాత వైష్ణోదేవి ఆలయానికి ట్రెక్ మార్గంలో ఆలయ బోర్డు ప్రతిపాదించిన రోప్‌వే ప్రాజెక్టు స్థానికుల్లో అలజడి రేపుతోంది. ఇందువల్ల ఉపాధి కోల్పోతామని ఆందోళన చెందుతున్న స్థానిక దుకాణదారులు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు, కార్మికులు జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లా కత్రా బేస్ బేస్ క్యాంపు వద్ద పోలీసులతో సోమవారంనాడు ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రికత నెలకొంది. ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు.

తారాకోతో మార్గ్ నుంచి సాంజి ఛత్ మధ్య రూ.250 కోట్లతో రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీ మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్రం బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ రోప్‌వేతో ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, యాత్రికులకు, ముఖ్యంగా వృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని ఆలయ బోర్డు చెబుతోంది. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల తమ జీవనోపాధి పోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సాంప్రదాయక మార్గాన్ని బైపాస్ చేస్తూ ఈ ప్రాజెక్టు ఉండటం వల్ల తాము రోడ్లపై పడతామని అంటున్నారు. ఇందుకు నిరసనగా వందలాది మంది దుకాణదారులు, పోర్టర్లు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు బైఠాయింపు నిరసనలు జరుపుతున్నారు. 'భారత్ మాతా కీ జై' నినాదాలు హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారంనాడు ఆ ప్రాంతం గుండా సీఆర్‌పీఎఫ్ వాహనం వెళ్తుండగా నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో వాహనం అద్దం పగలడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనిపై రియాసి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిస్థితి సవాలుగా నిలవడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సమస్య పరిష్కారానికి నిరసనకారులతో అధికారులు మంతనాలు సాగిస్తున్నట్టు తెలిపారు.

కాగా, ప్రతిపాదిత ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని, దాని వల్ల ప్రభావితమయ్యే కుటుంబాలకు సరైన పరిహారం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నిరసనకారులు 72 గంటల సమ్మెకు పిలుపునిచ్చారు. అనంతరం మరో రోజు నిరసన కార్యక్రమాన్ని పొడిగించారు. కత్రాలో రోప్‌వే ప్రాజెక్టును తాము అనుమతించేది లేదని, మూడేళ్లుగా దీనికి వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తున్నామని, గతంలో తమకు ఇచ్చిన హామీలను విస్మరించి ఇప్పుడు రోప్‌వే ప్రాజెక్టుతో ఆలయ బోర్డు ముందుకు వెళ్తోందని షాప్‌కీపర్స్ అసోసియేషన్ నేత ప్రభాత్ సింగ్ తెలిపారు.

## పార్లమెంట్ సమావేశాలకు వెళ్లాలి బెయిల్ ఇవ్వండి.. ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన ఇంజినీర్ రషీద్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉగ్ర నిధుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న అవామీ ఇత్తేహాద్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్ తాజాగా ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమావేశాలకు హాజరయ్యేందుకు వీలుగా తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు పిటిషన్ విచారణ సందర్భంగా ఇవాళ తీహార్ జైలు నుంచి వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. తనకు బెయిల్ ఇవ్వాలంటూ చేతులు జోడించి అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనపై నవంబర్ 27లోగా ప్రతిస్పందన దాఖలు చేయాలని దర్యాప్తు సంస్థను కోర్టు ఆదేశించింది.ఉగ్రవాదులకు ఆర్థిక సహకారం అందించినట్లు ఆరోపణలు రావడంతో 2017లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసింది. అనంతరం ఈ కేసులో విచారణను ఎదుర్కొంటూ ఆయన తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆయన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జమ్ముకశ్మీర్లోని బారాముల్లా లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి.. మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లాపై ఏకంగా రెండు లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తన పార్టీ తరఫున 34 మంది అభ్యర్థులను నిలబెట్టారు. ఎన్నికల్లో తన అభ్యర్థుల తరఫున ప్రచారం కోసం మూడు నెలలపాటు మధ్యంతర బెయిల్ కావాలని కోర్టులో దరఖాస్తు పెట్టుకున్నారు. దాంతో కోర్టు 2024 అక్టోబర్ 2 వరకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం తన తండ్రి అనారోగ్యం రీత్యా ముందుగా అక్టోబర్ 12 వరకు, ఆ తర్వాత అక్టోబర్ 28 వరకు బెయిల్ గడువు పొడిగించారు. ఇక కోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో ఆయన గత నెల 28న తీహార్ జైల్లో లొంగిపోయారు. ఇప్పుడు మరోసారి బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు.

## శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే




**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేనుఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.

## కరెంట్ బిల్లు రూ.86 లక్షలు.. షాకైన టైలర్

**అహ్మదాబాద్:-నవభూమి:** ఒక టైలర్‌కు ఏకంగా లక్షల్లో కరెంట్ బిల్లు వచ్చింది. రూ.86 లక్షలు వచ్చిన విద్యుత్ బిల్లు చూసి అతడు షాకయ్యాడు. ఆందోళన చెందిన అతడు వెంటనే సంబంధిత అధికారులను కలిశాడు. అయితే తప్పుడు మీటర్ రీడింగ్ వల్ల ఈ పొరపాటు జరిగినట్లు వారు గ్రహించారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. చోర్ గలి ప్రాంతానికి చెందిన అన్సారీ తన బంధువుతో కలిసి టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి సాధారణంగా రూ.2,000 లోపు కరెంట్ బిల్లు వచ్చేది.కాగా, గత నెలలో విద్యుత్ వినియోగానికి గాను ఏకంగా రూ.86 లక్షల మేర పవర్ బిల్లు వచ్చింది. ఇది చూసి అన్సారీ షాక్ అయ్యాడు. ఆందోళన చెందిన అతడు స్థానిక విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఆ బిల్లు చూపించాడు.మరోవైపు విద్యుత్ శాఖ సిబ్బంది అన్సారీ షాపును సందర్శించారు. అతడి కరెంట్ మీటర్‌ను చెక్ చేశారు. మీటర్ రీడింగ్ తీసుకున్న వ్యక్తి వినియోగించిన యూనిట్లకు 10 అంకెలు కలిపినట్లు తెలుసుకున్నారు. పొరపాటు జరిగినట్లు గ్రహించారు. రూ.1,540కు సవరించిన కరెంట్ బిల్లు అన్సారీకి ఇచ్చారు. దీంతో ఈ ఆందోళన నుంచి అతడు ఊరట చెందాడు. అయితే ఈ విషయం తెలుసుకున్న స్థానికులు రూ.86 లక్షల కరెంట్ బిల్లును ఫొటో తీసుకునేందుకు పోటీ పడ్డారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
మంగళవారం
26 । నవంబర్ । 2024





## మహిళలకు సర్కార్ గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరి ఖాతాల్లోకి రూ.5వేలు జమ, చెక్ చేసుకోండి


ఒడిశా-నవభూమి: కొన్ని నెలల క్రితం జరిగిన ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో రెండున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజు జనతా దళ్ పార్టీని మట్టికరిపించి.. బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రిగా మోహన్ మాఝీ అధికారాన్ని చేపట్టారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీ ప్రకారం.. మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. సుభద్ర యోజన పేరుతో తీసుకువచ్చిన ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా ఈ ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన ఒడిశా ప్రభుత్వం ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ పథకానికి సంబంధించి మూడో ఫేజ్ తొలి ఇన్‌స్టాల్‌మెంట్ కింద 20 లక్షలకు పైగా మహిళల ఖాతాల్లోకి ముఖ్యమంత్రి నిధులు జమ చేశారు.ఆదివారం ఒడిశాలోని సుందర్‌గర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి వెళ్లిన సీఎం మోహన్ మాఝీ.. సుభద్ర యోజన నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 80 లక్షల మందికి పైగా మహిళలకు సుభద్ర యోజన నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సుభద్ర యోజనకు ఇప్పటికే రూ.1000 కోట్లకుపైగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. మహిళా సాధికారత కోసమే ఈ సుభద్ర యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ డిసెంబర్‌లోగా కోటి మందికిపైగా లబ్ధిదారులకు సుభద్ర యోజన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.


## ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?

దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది.వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించిం ది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు.అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి.తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014, అక్టోబర్‌లో బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్చారు. తెలంగాణలోని మిగతా ఐదు జిల్లాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. వాటితోపాటు ఏపీలోని శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు కలిసి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఏర్పడింది.2016లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనం కావడంతో తెలంగాణలోని రెండు గ్రామీణ బ్యాంక్‌ల స్పాన్సర్ బ్యాంక్ ఒక్కటైంది. స్పాన్సర్ బ్యాంక్ పరంగా గ్రామీ ణ బ్యాంక్‌లు కలిపివేస్తున్నందున టీజీబీ, ఏపీజీవీబీలు రెండు కలిసిపోవాలి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చినందున తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీజీవీబీ శాఖలను టీజీబీలో కలపాలి. అలా కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' పురుడు పోసుకుంటుంది.ఈ ఏడాది మొదట్లోనే రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ అనే ప్రతిపాదనను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెరపైకి తెచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీజీవీబీ ఉండటంతో చర్చ ముందుకు సాగలేదు. ఏపీజీవీబీ శాఖలు రెండు రాష్ట్రాల్లో ఉన్నందున ఆ వాటా లెక్కలను రెండు రాష్ట్రాలు కలిసి తేల్చుకోవాలి. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్రానికి చెందిన 15 శాతం వాటా పరిస్థితి తెలుసుకొని ఉండాలి. కానీ, అలా జరగలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ కాబట్టి హన్మకొండలో ఉన్న ఏపీజీవీబీ ప్రధాన కార్యాలయం తరలిపోతున్నది. పైగా ఏపీలోని గ్రామీణ బ్యాంక్‌లకు కెనరా బ్యాంక్ స్పాన్సర్ కానున్నది. ఏపీజీవీబీ వాటాను తెలంగాణలో ఎస్‌బీఐ, ఆంధ్రలో కెనరా బ్యాంకు పంపకాలు చేసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది.

# దేశ ప్రజలందరికీ సమాన హక్కులు





భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత రాసుకున్న రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వ సంవత్సరంలో అ డిగిడు పోతుంది. భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో ఆదర్శంగా నిలిచింది. దేశ ప్రజలందరికీ ఒకే రకమైన హక్కులు కల్పించిన మొదటి దేశంగా కీర్తించబడుతుంది. రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా ఉన్న భారతరత్న బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ కార్యదీక్షతో ఎన్నో అడ్డంకులు ఎదురొచ్చిన ఒక యజ్ఞంలా భావించి రూపొందించిన రాజ్యాంగమే నవభారత నిర్మాణానికి పునాది వేసింది.

దేశానికి 15 ఆగస్టు 1947 న స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశంలో పరిపాలన సంబంధించిన అంశాల పైన వివిధ రకాలైన 12 కమిటీలను వేశారు. రకరకాల కమిటీలలో 54 మంది సభ్యులు ఉన్నారు. అందులో ముఖ్యమైనది రాజ్యాంగ రచన ముసాయిదా కమిటీ . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ గా ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని 29 ఆగస్టు 1947 న ఏర్పాటు చేశారు. రాజ్యాంగ రచన కమిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు సభ్యులుగా అల్లాడి కుప్పుస్వామి అయ్యంగార్, డి పి ఖైతాన్, ఎన్ మాధవరావు, కె ఎం మున్షి , ఎం గోపాలకృష్ణ అయ్యంగార్ , టి టి కృష్ణమాచారి, సయ్యద్ మహమ్మద్ షాదుల్లా లు కమిటీ లో ఉన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ గా ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆగస్టు 1947 నుండి రాజ్యాంగ రచన ప్రారంభించిది. రాజ్యాంగ రచన కు ఇతర దేశాల పరిపాలన రాజ్యాంగ వ్యవస్థలను వారు ఆధారాలు తీసుకున్నారు.

1. బ్రిటన్ పార్లమెంటరీ ప్రభుత్వం స్పీకర్ వ్యవస్థ శాసన ప్రక్రియ న్యాయ పరిపాలన క్యాబినెట్ వ్యవస్థ కూర్పు ఉద్యోగుల ప్రభుత్వ అనుసంధానీకరణ వ్యవస్థ నియామకాలు బ్రిటన్ రాజ్యాంగం నుండి సేకరించారు
2. 1935 నాటి భారతదేశంలో అమలవుతున్న చట్టాలను ప్రభుత్వ వ్యవస్థలు దేశంలో అత్యవసర పరిస్థితులు పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సంబంధాలు పార్లమెంటరీ ద్విసభ్య విధానం
3. అమెరికాలో అమలవుతున్న ప్రాథమిక హక్కులు న్యాయ సమీక్ష వ్యవస్థల స్వయం ప్రతిపత్తి రాజ్యాంగ ఆధికృత రాజ్యాంగ ప్రవేశిక దేశ అధిపతి ఉపరాష్ట్ర పదవి ఎన్నికలు విధులు పరిపాలన నిర్వహించడం పైన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తీసుకున్నారు
4. ఐర్లాండ్ దేశం నుండి రాష్ట్రపతి ఎన్నిక రాజ్యసభ సభ్యుల నియామక పద్ధతి ఆదేశిక సూత్రాలను తీసుకున్నారు
5. కెనడా నుండి సమాఖ్య నిర్మాణం రాష్ట్రపతి మరియు సుప్రీంకోర్టు మధ్యలో సంబంధాల గురించి తీసుకున్నారు
6. జపాన్ దేశంలో అమలవుతున్న చట్టాలు నిర్ధారితమైన పద్ధతి దేశంలో అత్యవసర పరిస్థితులు పౌరుల హక్కులు సమీకరించారు
7. రష్యా నుండి పౌరుల ప్రాథమిక హక్కులు విధులు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించుట
8. దక్షిణాఫ్రికా నుండి రాజ్యాంగ సవరణ విధానం రాజ్యసభ సభ్యుల ఎంపిక విధానం
9. జర్మనీ నుండి జాతీయ అత్యవసర పరిస్థితులు ప్రాథమిక హక్కుల సస్పెన్షన్ ఇతర అంశాలను తీసుకున్నారు
10. ఫ్రాన్స్ నుండి పౌరులకు స్వేచ్ఛ సమానత్వం గణతంత్ర రాజ్య ఏర్పాటు
11. ఆస్ట్రేలియా నుండి వాణిజ్య వ్యాపార సంస్థల చట్టాలు ఉభయ సభల సంయుక్త సమావేశాలు ప్రజా ప్రయోజనాలు అంశాలను తీసుకున్నారు.

**రాజ్యాంగ రచన కోసం దోహదపడిన చట్టాలు**

రాజ్యాంగ రచన కోసం నాటి రోజుల్లోనే సుమారు 60 దేశాల రాజ్యాంగం పరిపాలన వ్యవస్థలను పరిశీలించారు. అందులో నుండి 11 దేశాలలోని పరిపాలనలో ఉన్న ప్రాథమిక మౌలిక అంశాలను తీసుకొని రాజ్యాంగ రూపకల్పన చేశారు. స్వాతంత్రం రావడం కన్నా ముందు కూడా బ్రిటిష్ కాలం నాటి నుంచి అమల్లో ఉన్న చట్టాలు ప్రతిపాదనలను కూడా పరిశీలించారు. 1773 రెగ్యులేటరీ చట్టం. 1773 నుండి 1853 చార్టెడ్ చట్టాలు 1858 – 1935 కౌన్సిల్ చట్టాలు. 1927 లోని సైమన్ కమిషన్ నివేదిక. 1928 లోని నెహ్రూ రిపోర్ట్ . 1930 – 1932 లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వచ్చిన ప్రతిపాదనలు . 1944 సి ఆర్ ఫార్ములా. 1945 వి వెల్ ప్రణాళిక 1946 లోని నూతనంగా ఏర్పడిన క్యాబినెట్ మిషన్ ప్లాన్ లను రాజ్యాంగ రచనలకు ఆధారంగా తీసుకున్నారు.

రాజ్యాంగ రచన కమిటీతోపాటు మరో 14 కమిటీలు ఏర్పాటు చేశారు వాటిలో జవహర్లాల్ నెహ్రూ , బాబు రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్ , జేబీ కృపాలాని, సిహెచ్ ముఖర్జీ, పట్టాభి సీతారామయ్య, జి.వి మౌలాన్కర్ లు కమిటీలకు చైర్మన్లు వ్యవహరించారు.

**నవభారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర**

భారతదేశ ప్రజలు ప్రధానంగా చెప్పుకునేది భారత రాజ్యాంగం రాజ్యాంగం రచన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆహార నిశలు కృషి చేశారు. రాజ్యాంగ రక్షణ కమిటీలో సభ్యులు ఉన్న వారు నామమాత్రంగానే మిగిలిపోయారు. చాలా సందర్భాల్లో రచనకు సంబంధించిన అంశాలను తెలుసుకోవడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ డాక్టర్ అంబేద్కర్ తో అనేకసార్లు సమావేశమయ్యారు. సభ్యులు సహకరించందే నేను ముందుకు వెళ్లలేనని కావాలంటే కమిటీకి రాజీనామా చేస్తానని కూడా అంబేద్కర్ అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగ రచనలో 2 సంవత్సరాల 11 నెలల ఎనిమిది రోజుల్లో పూర్తి చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చేనాటికి 8 షెడ్యూలు 22 భాగాలు 395 అధికరణలుగా రూపొందించారు . రాజ్యాంగ పరిషత్ సుమారు 11 సార్లు సమావేశమై 165 రోజులు పాటు చర్చించారు నూతనంగా రూపొందించిన లిఖిత రాజ్యాంగానికి 7635 సవరణలు చేయగా 2473 నూతన ప్రతిపాదనలు వచ్చాయి సమావేశాలలో 299 మంది సభ్యులు పాల్గొన్నారు. రాజ్యాంగ ఆదేశిక సూత్రాలుగా పౌరులకు ఆరు ప్రాథమిక ప్రాదేశిక సూత్రాలను రూపొందించారు. దేశ రాజ్యాంగానికి ఐరావ్రతం గుర్తును చిహ్నంగా నిర్ణయించారు. ప్రపంచ దేశాల్లో చేతిరాతతో లిఖించబడిన లిఖిత రాజ్యాంగ ముసాయిదగా పేరుపొందింది.

**రాజ్యాంగం రచన పైన సమర్థనలు విమర్శలు వచ్చాయి**

భారతదేశంలో భిన్న మతాలు భిన్న సంస్కృతుల పరాయి పాలనలో రకరకాల ఆచారాలు వ్యవహారాలతో ముడిబడి ఉన్న పరిపాలన విధానంలో దేశ ఐక్యత సార్వభౌమత్వాన్ని దేశ భద్రత కాపాడుకోవడం కోసం దేశ పౌరులందరికీ ఒకే రకమైన హక్కులు అధికారాలు రాజ్యాంగంలో కల్పించబడ్డాయి. రాజ్యాంగ డ్రాఫ్ట్ కమిటీ చర్చల్లో భాగంగా ఒక్కొక్క రకమైన మతం కులం వారు వారి వారికి అనుకూలంగా లేదని మరోవైపు ఇతర దేశాల నుండి కాపీ కొట్టిన రాజ్యాంగం అని కొందరు విమర్శించగా మరికొందరు రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి పట్టుదల అకౌంటుద దీక్ష రాజ్యాంగ రచన పైన ఆయన చూపిన చొరవపైన ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తు కాలంలో ప్రపంచ దేశాలన్నీ కూడా భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను ఆచరించే అవకాశం ఉందని కొనియాడారు. వ్యక్తికి ప్రాథమిక హక్కులు స్వేచ్ఛను సౌభ్రాంతుత్వాన్ని కలిగి ఉండటం పట్ల వి ద పీపుల్ ఆఫ్ రిపబ్లిక్ ఇండియా గా చెప్పుకొని మనకు మనం సమర్పించుకున్న గొప్ప రాజ్యాంగం అని రాజ్యాంగంలోని ఆదే శిక సూత్రాలను అమలుపరిచితే ప్రపంచ దేశాల్లో అన్ని రంగాలలో భారతదేశ ఆదర్శంగా నిలుస్తుందని అంబేద్కర్ తన మాటలు చివరిగా చెప్పారు. ఒకవేళ భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను విస్మరించిన, అమలు చేయకపోయినా దానివల్ల దేశ ప్రజలు నష్టపోతారని రాజ్యాంగం ఎలాంటిదైనా ఆచరించే వారి పైన ఆధారపడి ఉంటుందని లేనిపక్షంలో విఫలమవుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హెచ్చరించారు.

26 నవంబర్ 1949 న పూర్తిస్థాయిలో విధాన పరిషత్తులు ఆమోదం తెలిపి దీనితోపాటు అనుబంధంగా ఏర్పాటైన ఇతర కమిటీల సిఫార్సులను సమావేశంలో ఆమోదించారు. అనంతరం 26 జనవరి 1950 నుండి నూతన రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. నాటి రోజునే దేశ ప్రజలు గణతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డే జరుపుకుంటున్నాం. నేటికీ బాధాకరం రాజ్యాంగం గురించి ఈ దేశంలో అమలు అవుతున్న చట్టాల గురించి ప్రాథమికంగా పాఠ్యాంశాలలో లేకపోవడంతో విద్యావంతులకు సైతం రాజ్యాంగం పైన సరియైన అవగాహన లేదు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యం రాజ్యాంగ విలువలు ప్రాథమిక హక్కుల పై విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం బాధ్యత ఉంది.

**( నవంబర్ 26 న రాజ్యాంగ రచన జరిగి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా )**

**ఆస శ్రీరాములు**
సీనియర్ జర్నలిస్ట్
**9440037196**

# ఎవరి కోసం ఈ స్కిల్ యూనివర్సిటీ!?

తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్- పబ్లిక్- భాగస్వామ్య పద్ధతిలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. యువతలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసి ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెపుతున్నది. ఆదాని, రెడ్డి లాబ్స్, మహేంద్ర, ఫ్లిప్‌కార్ట్, జి.ఎం.ఆర్., హెచ్.ఎస్.బి.సి., అపోలో లాంటి కార్పొరేట్ కంపెనీలు భాగస్వాములుగా చెబుతున్న ఈ యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రా చైర్మన్.ఈ ప్రభుత్వ‌పైవేటు భాగస్వామ్యంలో కంపెనీల పాత్ర స్పష్టంగా లేదు. యూనివర్సిటీ కోసం అయ్యే మొత్తం పెట్టుబడిలో ఈ కంపెనీల వాటా ఎంత? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎంతవరకు కల్పిస్తారు? ఈ కంపెనీలు ఒక్కొక్కటీ రాబోయే ఐదేళ్ళలో ఒక్కొక్క సంవత్సరం ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తాయి? ఎటువంటి ఉద్యోగాలు కల్పిస్తాయి? నిర్దిష్టంగా ఈ యూనివర్సిటీ స్థాపనలో ఏయే కంపెనీలు భాగస్వాములవుతున్నాయి? అనే విషయాల మీద సమాచారం లేదు. అయితే ఈ భాగస్వామ్యంలో ప్రభుత్వం పాత్ర స్పష్టంగానే ఉంది. ప్రభుత్వం ఈ యూనివర్సిటీకి కావలసిన సుమారు 57 ఎకరాల భూమిని కేటాయించింది. భవనాలను నిర్మించడానికి రూ.100 కోట్లు ఖర్చు పెడుతున్నది. రోడ్లు, విద్యుత్తు, నీరు మొదలైన మౌలిక వసతులను ఉచితంగా కల్పిస్తున్నది. యూనివర్సిటీ నడవడానికి కావలసిన తాత్కాలిక క్యాంపస్‌ను గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో, హైటెక్ సిటీలోని నేషనల్ ఆకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో ఏర్పాటు చేశారు. వచ్చే మూడేళ్ళకు అయ్యే మొత్తం పునరావృత ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ%-%ప్రైవేటు భాగస్వామ్యం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం కాదా?..ఈ యూనివర్సిటీలో 17 రకాలైన కోర్సులు ప్రవేశపెడుతున్నారు. ఈ%-%కామర్స్, హెల్త్ కేర్, ఫార్మస్యూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, కన్‌స్ట్రక్షన్ మొదలైన అధ్యయన సముదాయాలు (స్కూల్స్) ప్రారంభిస్తున్నారు. ఇటువంటి కోర్సులను ప్రవేశపెట్టి యూనివర్సిటీని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడంలో ఆంతర్యమేమిటి? ముఖ్యమంత్రితో సహా మంత్రులు దేశ, దేశాలు తిరిగి 19 బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించినట్టు వార్తలు వచ్చాయి. అత్యధిక లాభాలే లక్ష్యంగా కలిగిన ఈ స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలు ఇప్పటికే ఆధునీకరణ, యాంత్రీకరణ, కంప్యూటరీకరణల ద్వారా వేలాదిమంది ఉద్యోగులను తీసివేశారు, తీసివేస్తున్నారు. మరోవైపు, కార్పొరేట్ కంపెనీల తరపున ఇన్ఫోసిస్ అధినేత రోజుకు 8 గంటలు కాదు 12 గంటలు పని చేయాలని సూచన చేశాడు. అంటే కొత్తగా ఉద్యోగాలను ఇవ్వడం అటుంచి, ఉన్న ఉద్యోగులను ఇంటికి పంపించాలనే ఉచిత సలహా ఇచ్చాడు. పైగా కృత్రిమ మేధస్సు అమలు చేయడం వలన రాబోయే కాలంలో నిరుద్యోగం ఇంకా తీవ్రతరం అవుతుంది. ఈ కోర్సుల ఉద్దేశం అతి తక్కువ వేతనాలతో, సామాజిక భద్రత లేని అవుట్‌సోర్సింగ్, కాన్ఫరెన్స్ పద్ధతిలో అసంఘటిత కార్మికులను సృష్టించడమేనని అర్థమవుతున్నది.

1980%-%-1990 కాలంలో చైనా దేశంలో చిన్న పట్టణాలలో, గ్రామాలలో ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యంగా పెద్ద ఎత్తున టౌన్ అండ్ విలేజ్ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా మన దేశంలో కూడ ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా చిన్న పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వమే వేలాదిగా చిన్న కుటీర పరిశ్రమలను స్థాపించి లక్షల సంఖ్యలో ఉద్యోగాలను ఇచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఆ అవకాశం కూడా ఉన్నది. వేలాది వ్యవసాయాధారిత పరిశ్రమలను స్థాపించవచ్చు. అలాగే అటవీ సంపద మీద ఆధారపడే పరిశ్రమలను అభివృద్ధి చేయవచ్చు. టూరిజం, కోళ్ల పరిశ్రమ, పూలు, పండ్లు సాగు చేసి అమ్మడం లాంటి రంగాలలో పరిశ్రమలను స్థాపించి రెగ్యులర్ ప్రాతిపదికన, సామాజిక భద్రత కల్పించి, లక్షల సంఖ్యలో ఉద్యోగాలు సృష్టించవచ్చు. ఈ పరిశ్రమల కోసం ఎటువంటి నైపుణ్యాలు కావాలో అటువంటి కోర్సులను ప్రవేశపెట్టవచ్చు. అటువంటిది ఏమీ లేకుండా పైపైన స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి స్వదేశీ, విదేశీ కంపెనీలకు అప్పజెప్పితే ఫలితం శూన్యం.ఈ యూనివర్సిటీకి ప్రభుత్వం, కార్పొరేట్ కంపెనీల నిధులతోపాటు బ్యాంకుల నుంచి, కార్పొరేషన్‌ల నుంచి అప్పులు తీసుకుంటారు. దాతలు డబ్బులు ఇస్తే భవనాలు, సెంటర్లు, గదులు, గోడలకు కూడా ఆ దాతల పేర్లు పెడతారు. యూనివర్సిటీ స్వయంపోషకంగా ఉండటానికి వనరులు సేకరించాలని చట్టంలో చెప్పారు. ఇక్కడ ఇచ్చే డిగ్రీలకు, డిప్లమాలకు, సర్టిఫికెట్లకు విద్యార్థుల నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేసే అవకాశమూ ఉన్నది. ఎందుకంటే ఇక్కడ ఫీజుల వివరాలు వెల్లడించలేదు. యూనివర్సిటీలోని ఆడిటోరియంలను, క్రీడా ప్రాంగణాలను పెళ్లిళ్లకు, పేరంటాలకు, బర్త్‌డే పార్టీలకు ఇచ్చి నిధులను సమకూర్చుకోవాలని చట్టం సూచించింది. ఇక్కడ అధ్యాపకుల నియామకాలు కాంట్రాక్ట్ పద్ధతిలో జరుగుతాయి. కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని నియమించాలని చట్టం బహిరంగంగానే చెప్పింది. స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీ మొదలైన స్కూల్స్‌కు డీన్ మాత్రమే కోర్ ఫ్యాకల్టీగా ఉంటాడు. అంటే మొత్తం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అంతా ఒకే ఒక్క రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉంటాడన్నమాట. మిగతా ఫ్యాకల్టీ అంతా కాంట్రాక్ట్ ఫ్యాకల్టీగా నియమించబడతారు. చాలీచాలని జీతాలతో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ ఎన్నిచోట్ల పనిచేయవలసి ఉంటుందో, ఫలితంగా ఈ యూనివర్సిటీని వారు ఎంతవరకు పట్టించుకుంటారో ఇప్పటి మన యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల పరిస్థితి చూస్తే అర్థమవుతుంది.యూనివర్సిటీ పరిపాలన రంగంలో అకడమిక్ కౌన్సిల్ పైనా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ పైనా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ పెత్తనం జాతీయ విద్యా విధానంలో సూచించిన విధంగా ఉంటుంది. పరిపాలన విభాగంలో బోర్డ్ ఆఫ్ గవర్నర్ అనే విభాగాన్ని సృష్టించి దానికి సర్వాధికారాలను కలుగజేశారు.

# మంత్రాలయ యతీంద్రులు

## భక్తి

'ప్రహ్లాదుడు' అనే మాటకు ఆనంద స్వరూపుడు అని అర్థం. ఆనందంతో ఉండేవాడు, దాన్ని పంచేవాడు ప్రహ్లాదుడు. మంత్రాలయ రాఘవేంద్ర యతీంద్రులను ప్రహ్లాదుడి అవతారంగా భావించడంలో రహస్యం అదే!

భాగవతంలో 'కలడు కలడు అనెడివాడు కలడో లేడో' అని కలవరపడిన సంశయాత్ముడు- గజేంద్రుడు. 'ఎందెందు వెతికి చూసిన అందందే గలడు' అంటూ సంబరపడిన నిశ్చయాత్ముడు- ప్రహ్లాదుడు. నిరంతరం ఆనందమయ స్థితిలో ఉంటూ, దైవం పట్ల నిశ్చయ జ్ఞానం కలిగిన సద్గురువు రాఘవేంద్రస్వామి. సాత్విక జీవన మార్గంలో భగవంతుణ్ని చేరుకొనే విస్పష్టమైన మార్గాన్ని బోధించి, ఆయన గుర్తింపు పొందారు.

రుగ్వేద భాష్యంలోని మొదటి 40 సూక్తులకు తొలిసారిగా ద్వైత సంప్రదాయంలో చేసిన వ్యాఖ్యానం ఆయనకు విశేష కీర్తిని అందించింది. ద్వైత సిద్ధాంతానికి, వైష్ణవ సంప్రదాయానికి విశ్వఖ్యాతిని చేకూర్చిన గొప్ప ఆచార్యుడిగా, దార్శనికుడిగా ప్రసిద్ధికెక్కారు. ఆయన రూపొందించిన మహిమాన్విత బృందావనం భక్తుల పాలిట కల్పవృక్షంగా, కామధేనువుగా ఇప్పటికీ మన్నన అందుకుంటోంది.తిమ్మనభట్టు, గోపికాంబకు తిరుమలదేవుడి అనుగ్రహంతో జన్మించిన కారణంగా 'వేంకట నాథుడు' అని పేరు పెట్టారు. జాతక చక్రాన్ని పరిశీలించిన కుంభకోణ పీఠాధిపతులు సుధీంద్రతీర్థులు- ఆ బాలుడి ఆత్మతత్వాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని కనిపెట్టారు. తన తదుపరి పీఠాధిపతి బాధ్యతను ఆయనకు అప్పగించాలని ఆదేశించారు. వేంకట నాథుడి ఏకాగ్రత, ఉపాసనా పటిమ గొప్పవి. ఒకసారి గంధం తీసే సమయంలో అగ్నిసూక్తం పఠించడం వల్ల, ఆ చల్లని చందనాన్ని ఒంటికి పూసుకొన్నవారికి కాలి మంటలు పుట్టాయట. వరుణసూక్తం పఠిస్తూ తీసిన గంధంతో, ఆ శరీర తాపం చల్లారిందని చరిత్ర చెబుతోంది. మహత్వపూర్ణమైన అటువంటి విశేషాలు ఆయన అనంతర కాలంలోనూ వెలువడ్డాయి. థామస్ మన్రో కలెక్టరుగా ఉన్న రోజులవి. అప్పట్లో పీఠానికి చెందిన భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వాటిని రైతులకు పట్టాలుగా ఇచ్చేందుకు ఆయన వెళ్లారు. రాఘవేంద్రస్వామి దర్శనం లభించింది. తమ భూమి అసలు దస్తావేజులు ఎక్కడున్నాయో స్వామి తెలియజేశారట. వాటిని మన్రో వెతికి తీయించి, భూముల్ని తిరిగి పీఠానికి అప్పగించినట్లుగా 'బళ్లారి గజెట్'లో ఆయన పేరిట ప్రచురితమైన లేఖ వెల్లడించింది.రాఘవేంద్రస్వామి మధ్వ పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించి, దేశమంతటా పర్యటించారు. ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలించారు.

చంద్రిక, న్యాయ సుధ, తంత్ర దీపిక, న్యాయ ముక్తావళి వేదాంత గ్రంథాల్ని రచించారు.పరివ్రాజకులుగా రాఘవేంద్రుల పాత్ర ఎంతో విశిష్టమైనది. మంత్రాలయంలో తాను ఏర్పాటుచేసిన బృందావనంలో అనంతమైన శక్తిని నిక్షేపించారంటారు.



## జుట్టుకు కొరియా మెరుపు..

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్ మంగళవారం 26 । నవంబర్ । 2024

కొరియన్ బ్యూటీకేర్ ఇప్పుడు ట్రెండింగ్. కె డ్రామాలు, కె పాప్‌లు చూసి అక్కడి వాళ్ల అందానికి పడిపోతున్నారు మన వాళ్లు. చర్మ సౌందర్యం గురించే కాదు కొరియన్ శిరోజాల మెరుపు వెనుక ఉన్న సీక్రెట్ ఇన్‌గ్రీడియంట్స్ ఏంటనీ వెతుకుతున్నారు. మీకూ ఆ కుతూహలం ఉంటే ఇదిగో ఆ దినుసులు..జిన్‌సెంగ్: వెంట్రుకల కుదుళ్లను బలోపేతం చేసేందుకు సాయపడే ఒక చెట్టు వేరు ఇది. తలపై చర్మపు రక్త సరఫరాను మెరుగు పరచి,వెంట్రుకలు పెరిగేందుకు తోడ్పడుతుంది. చర్మాన్ని పునరుత్తేజితం చేసి, కుదుళ్ల బలంగా ఉండేలా చేస్తుంది.వెదురు సారం (బ్యాంబూ ఎక్స్‌ట్రాక్ట్): ఇందులో పుష్కలంగా ఉండే సిలికా శిరోజాలను దృఢంగా తయారు చేస్తుంది. వెంట్రుకలకు బయటి నుంచి రక్షణ వలయాన్ని ఏర్పరచి, చిట్లకుండా, ఆరోగ్యంగా పెరిగేలా సహకరిస్తుందిసుబాకి (కెమీలియా ఆయిల్): దీన్ని కెమీలియా నూనె అని కూడా పిలుస్తారు. ఈ నూనెలో ఉండే ఓలిమెక్ ఆసిడ్, ఆంటీ ఆక్సిడెంట్లు వెంట్రుకల్లో తేమను పట్టి ఉంచి, పొడిబారనివ్వకుండా చేస్తాయి. వాటిని మృదువుగా, కాంతిమంతంగానూ చేస్తాయి.

ప్రపోలిస్ : తేనెటీగలు తయారు చేసే ఒక జిగురులాంటి పదార్థం ఇది. ఇందులో ఉండే యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు తల మీది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ వెంట్రుకలు పెరిగేందుకు తోడ్పడతాయి. జుట్టు రాలడాన్ని నియంత్రిస్తాయి.

బియ్యపు నీళ్లు: కొరియన్ స్కిన్‌కేర్‌లో ప్రధానంగా కనిపించే బియ్యపు నీళ్లను జుట్టు నిగారింపు కోసమూ వాడతారు. ఇందులోని అమైనో ఆసిడ్లు, విటమిన్, మినరల్స్ జుట్టుకు పోషణనందించి దృఢంగా మెరిసేలా చేస్తాయి.

# తొలి బధిర న్యాయవాది



సారా బెంగళూరు సెయింట్ జోసెఫ్స్ యూనివర్సిటీలో న్యాయశాస్త్రం చదువుకున్నది. న్యాయవాద వృత్తిని చేపట్టాలనేది ఆమె కల. అంతేకాకుండా తనలా వినికిడి లోపం ఉన్నవాళ్లను ఈ రంగం దిశగా ప్రోత్సహించడానికి ఈ వృత్తిలోకి ప్రవేశించడం వెనక ప్రధాన ఉద్దేశం అంటారామె. ఇప్పుడామె నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డఫ్ అండ్ ద హ్యూమన్ రైట్స్ లా నెట్‌వర్క్‌లో క్రియాశీలక సభ్యురాలిగా కూడా సేవలందిస్తున్నారు. 2023 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టులో సారా తన వాదనలు అద్భుతంగా వినిపించింది. అలా సర్వోన్నత న్యాయస్థానంలో వాదించిన తొలి బధిర న్యాయవాదిగా కూడా చరిత్ర సృష్టించింది. ఈ కేసును భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వర్చువల్‌గా వినడం విశేషం. "జస్టిస్ చంద్రచూడ్ విశాల హృదయం తనలాంటి ఎంతోమందికి న్యాయవ్యవస్థలో ప్రవేశించడానికి ద్వారాలు తెరిచింది" అని సారా సంతోషం వ్యక్తం చేస్తున్నది.



కర్నాటక హైకోర్టులో ఏప్రిల్ 8న ఓ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. బధిరురాలైన సారా సన్నీ అనే న్యాయవాది సంజ్ఞల (సైన్ లాంగ్వేజ్) ద్వారా తన వాదనలు వినిపించింది. సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రిటర్ సాయంతో సారా తన వాదనలు అద్భుతంగా వినిపించిందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.నాగప్రసన్న ప్రశంసలు కురిపించారు. అంతేకాదు సంభాషణ, వినికిడి లోపం ఉన్న న్యాయవాది వాదనలు చోటుచేసుకున్న న్యాయస్థానంగా కర్నాటక హైకోర్టు కూడా చరిత్రలో నిలిచిపోయింది.

నిజానికి భారతదేశంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న తొలి బధిర న్యాయవాది సారా కావడం గమనార్హం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కూడా భారతీయ న్యాయవ్యవస్థలో వివిధ నేపథ్యాలు ఉన్న మహిళల ప్రాతినిధ్యం పెరగాలని పదేపదే పేర్కొన్నారు. ఈ క్రమంలో శారీరక అవకరాలు ఉన్న భారతీయులు తమ ఆటంకాలను దాటుకొని ఏ రంగంలోనైనా రాణించవచ్చనడానికి సారా ఉదాహరణగా నిలిచిపోయింది. కేరళలోని కొట్టాయంకు చెందిన

## ఉదర సమస్య పోవాలంటే ఈ ధాన్యం అద్భుత ఔషదమట... !

తృణధాన్యలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి, ముఖ్యంగా ఒకప్పుడు అందరికీ పరిచయమైన తృణధాన్యాలను ఇప్పటి రోజుల్లో మరీ ఎక్కువగా తీసుకుంటున్నారు. బరువును తగ్గించుకునే విషయంగా చాలామంది తృణధాన్యాలను తీసుకంటున్నారు. ఈ పురాతన ధాన్యం మాటకొస్తే ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. పోషకాలు సవృద్ధిగా ఉన్న ఫారో తృణధాన్యం గురించి తెలుసుకుందాం.

ఫారో అంటే ఏమిటి?


1. ఇది చాలా పోషకమైనది.
2. అన్ని తృణధాన్యాల కంటే ఎక్కువ ఫైబర్ కలిగి ఉంటుంది.
3. ఇందులో అనేక రకాల ప్రయోజనకరమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి.
4. అనేక ఇతర మొక్కల ఆహారాలతో పోలిస్తే ఇది ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ధాన్యం.
5. బరువు తగ్గడానికి ఇది ఆరోగ్యకరమైన ఆహారం

దీన్ని ఎవరు తినకూడదు?

ఫారో ఒక పురాతన ధాన్యం, ఇది వేల సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందింది. ఇటీవల, దీనికి ప్రజాదరణ పెరిగింది. ఇది రుచికరమైనది మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా మంచిది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. కూడా శుద్ధి చేసిన ధాన్యాలకు గొప్ప ప్రత్యామ్నాయం. దీనిని ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. బియ్యం, క్వినోవా, బుక్వీట్, బార్లీ వంటి ఇతర ప్రసిద్ధ తృణధాన్యాలకు ఇది గొప్ప ప్రత్యామ్నాయం. సలాడ్‌లు, సూప్‌ల వంటి వంటలలో తీసుకోవచ్చు. అయితే,ఫారో ధాన్యంలో సహజంగా గ్లూటెన్ కలిగి ఉంటుంది. అందువల్ల ఉదరకుహర వ్యాధి ఉన్నవారికి ఇది సరైనది కాదు. పురాతన ధాన్యాలపై జరిగిన పరిశోధనలో ఈ ఆరోగ్య సమస్య ఉన్న వారికి విషపూరితమైనవిగా తేలింది.

నాలుగు కప్పుల ధాన్యంలో
కేలరీలు: 170
కార్బోహైడ్రేట్లు: 34 గ్రాములు
కొవ్వు: 1 గ్రాములు
ఫైబర్: 5 గ్రాములుప్రోటీన్: 6 గ్రాములు
విటమిన్ (నియాసిన్): లో 20%
మెగ్నీషియం: %RDI% లో 15%
జింక్: RDI లో 15
ఇనుము: RDI% లో 4%

# దీన్ని చల్లితే చాలు.. నిమ్మ చెట్లు ఏపుగా కాయలను కాస్తాయి..!






మనం ఇంట్లో లేదా పెరట్లో పెంచే ఏ చెట్టుకు లేదా మొక్కకు అయినా సరే సరైన పోషణ అవసరం. అప్పుడే అవి ఏపుగా పెరుగుతాయి. ఇక నిమ్మ చెట్టును సరిగ్గా సంరక్షిస్తే పుష్కలంగా కాయలు కాసేలా చేయవచ్చు. చెట్లకు అనేక రకాల పోషకాలు అవసరం అవుతాయి. వాటిల్లో పొటాషియం, నైట్రోజన్, ఫాస్ఫరస్ తదితరాలు ముఖ్యమైనవి. అయితే నిమ్మచెట్లకు కూడా ఇలాంటి పోషకాలే అవసరం అవుతాయి. నిమ్మచెట్టును పెంచేందుకు సరైన సూర్యకాంతి కావాలి. ఇంట్లో పెంచితే సూర్య కాంతి పడే చోట కుండీలను ఉంచాలి. అప్పుడే నిమ్మ చెట్టు సరిగ్గా పెరుగుతుంది. కాయలను కాస్తుంది. సూర్యకాంతి లేని చోట, చీకటిగా ఉన్న చోట్ల ఈ చెట్లను పెంచకూడదు. నిమ్మచెట్లను సూర్యకాంతిలో పెంచడం వల్ల కాయలు గుత్తులుగా వస్తాయి. అదే నీడలో పెంచితే కాయలు తక్కువగా వస్తాయి. లేదా కొన్ని సార్లు చెట్లు కాయలను ఇవ్వకపోవచ్చు.

**బోరాన్ లోపం ఉంటే..?**

ఇక నిమ్మకాయలకు పువ్వులు వస్తున్నప్పుడు సరైన నీరు, పోషకాలు అందేలా చూడాలి. దీంతో పూత రాలిపోకుండా ఉంటుంది. కాయలు ఎక్కువగా కాస్తాయి. పువ్వులు వస్తున్న సమయంలో సరిగ్గా నీరు లేకపోయినా, పోషకాలు అందకపోయినా పూత రాలుతుంది. కాబట్టి ఈ జాగ్రత్తను తప్పనిసరిగా తీసుకోవాలి. అలాగే నిమ్మ చెట్లకు బోరాన్ పొడిని వేయడం వల్ల బోరాన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. నిమ్మచెట్లు ఏపుగా పెరిగినప్పటికీ కాయలు కాయకపోతే అప్పుడు బోరాన్ లోపంగా భావించాలి. బోరాన్ మనకు ఆన్‌లైన్‌లో లేదా బయట కిరాణా షాపుల్లోనూ లభిస్తుంది. దీన్ని తెచ్చి ప్యాకెట్లలో పెట్టి మట్టిలో ఉంచాలి. దీంతో నిమ్మ చెట్లకు బోరాన్ లభిస్తుంది. కాయలు చక్కగా వస్తాయి.

నిమ్మ చెట్లను పెంచే కుండీలు మరీ చిన్నగా ఉండకుండా చూసుకోవాలి. కాస్త పెద్దగానే కుండీలను పెట్టాలి. అలాగే 3 రోజులకు ఒకసారి పలుచని మజ్జిగను కాస్త పోస్తుండాలి. దీంతోపాటు బయట మార్కెట్‌లో లభించే సేంద్రీయ ఎరువులను వేస్తుండాలి. ఇలా కొన్ని చిట్కాలను పాటించడం వల్ల నిమ్మ చెట్లకు కాయలు చక్కగా వస్తాయి.

చాలా మంది తమ తమ ఇండ్లలో రకరకాల మొక్కలను పెంచుతుంటారు. వాటిల్లో నిమ్మ మొక్కలు కూడా ఒకటి. నిమ్మ మొక్కలను అంటు కట్టి పెంచితే అవి పెద్దగా పెరగాల్సిన పనిలేదు. చిన్నగా ఉండగానే గుత్తులుగా కాయలను కాస్తాయి. నిమ్మకాయలను చాలా మంది ఇంట్లో కుండీల్లో లేదా పెరట్లో పెంచుతుంటారు. వాటిని తరచూ అనేక అవసరాలకు ఉపయోగిస్తుంటారు. అయితే కొన్ని సార్లు పలు కారణాల వల్ల నిమ్మ చెట్లు ఎండిపోతుంటాయి. లేదా నిమ్మచెట్లు కాయలను కాయవు. ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ పలు రకాల చర్యలను తీసుకోవడం వల్ల నిమ్మ చెట్లు ఎక్కువగా కాయలు కాసేలా చేయవచ్చు.



# రంగుల కలయిక



ఇంటి అలంకరణలో ఫొటోలు, ఫ్లవర్ వాజ్‌లు, వస్తువులు ఎంత ముఖ్యపాత్ర పోషిస్తాయో.. గోడకు వేసే రంగులు కూడా అంతే ముఖ్యమని గ్రహించాలి. బెడ్‌రూమ్‌లో వేసే రంగుల కాంబినేషన్ అభిరుచులను తెలియజేయడమే కాదు.. నిద్ర నాణ్యతను కూడా శాసిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. పడక గదిలో రెండు రంగుల కాంబినేషన్ వేసుకుంటే.. ఉభయ కుశలోపరిగా ఉంటుందని నిపుణులు సెలవిస్తున్నారు. ఆ రంగుల హంగులు దంపతుల్లో నవీన ఉత్సాహాన్ని కలిగిస్తాయని సెలవిస్తున్నారు.

లావెండర్, హాఫ్ వైట్ కాంబినేషన్ పెయింట్లు పడక గది లుక్‌ను సమూలంగా మార్చేస్తుంది. లావెండర్ రంగు కొత్త ఆలోచనలు రేకెత్తిస్తుంది. కలర్ సైకాలజీ ప్రకారం ఈ రంగు మనసుకు ప్రశాంతతను కలిగిస్తుంది. హాఫ్‌వైట్‌తో ఈ రంగు జతకడితే.. ఉడుకు నెత్తురును మరింత ఉద్రేకపరుస్తుందట.

తెలుపు, నీలం రంగుల కాంబినేషన్ ఎప్పుడూ హైలైట్‌గానే నిలుస్తుంది. హై గ్లో నేవీ బ్లూ పెయింట్ పడక గది లుక్‌ను మార్చేస్తుంది. గోడలకు తెల్లరంగు వెల్లె వేస్తే.. గది విశాలంగా కనిపిస్తుంది. వైట్ అండ్ బ్లూ షేడ్స్ కలగలిపి వేస్తే.. శృంగార భావనలు పెరుగుతాయట.

మిల్క్ వైట్ రంగు వేసిన గోడలకు పీచ్ కలర్ జోడిస్తే గదంతా ఆకర్షణీయంగా మారుతుంది. గోడలకు పీచ్ రంగు వేసినప్పుడు పిల్లర్స్ ప్లేస్‌లో తెల్లరంగు వేస్తే లుక్ అదిరిపోతుంది. ఈ జోడు రంగులు ఆ గదిలో నిద్రించే జోడీని మాయ చేస్తాయట.

లైమ్ గ్రీన్, పింక్ కలర్స్ కాంబినేషన్ రిచ్ లుక్ ఇస్తుంది. గ్రీన్ ప్రశాంతమైన అనుభూతిని అందిస్తే, గులాబీ రంగు శృంగారానికి సిద్ధం అవ్వమని ప్రేరేపిస్తుంది.

బర్గండి, లేత గోధుమ కలర్ కాంబినేషన్ గదిని ప్రకాశవంతంగా మారుస్తాయి. ఈ కాంబో తాజా భావనలు కలిగిస్తుంది. రొమాంటిక్ ఫీలింగ్స్‌కు ఊతమిస్తుంది.

# స్టాక్ మార్కెట్‌లో జోష్.. మళ్లీ 80వేలు దాటిన సెన్సెక్స్..



**ముంబై-నవభూమి:** స్టాక్ మార్కెట్‌లో జోష్.. మళ్లీ 80వేలు దాటిన సెన్సెక్స్..
దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు లాభాల్లో ముగిశాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సూచీలు పుంజుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా లాభాల్లో మొదలైంది. నిఫ్టీ సైతం 300 పాయింట్లకుపైగా లాభంతో ప్రారంభం కాగా.. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 80,193.47 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 79,765.99 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 80,473.08 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 992.74 పాయింట్లపైగా 80,109.85 వద్ద ముగిసింది.
నిఫ్టీ 314.65 పాయింట్ల లాభంతో 24,221.90 వద్ద స్థిరపడింది. దాదాపు 2,541 షేర్లు పురోగమించగా.. 1347 షేర్లు క్షీణించాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, బీపీసీఎల్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఎల్‌అండ్‌టీ టాప్ గెయినర్స్ నిలువగా.. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.6 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 2 శాతంపెరిగాయి. ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, పీఎస్‌యూ బ్యాంకులు 2-4 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఇక సోమవారం డాలర్‌కు రూపాయి 17 పైసలు పెరిగి 84.28 వద్ద ముగిసింది.




# ఇండ్ల రుణాల వడ్డీపై ఆదాయం పన్ను మినహాయించాలి..



**ముంబై-నవభూమి:** అఫొర్డబుల్ హౌసింగ్ అనే పదానికి నిర్వచనం సవరించాలని కేంద్రాన్ని ప్రముఖ రియాల్టీ డెవలపర్ల సంస్థ కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) కోరింది. రోజురోజుకు అఫొర్డబుల్ హౌసింగ్‌కు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో ఇండ్ల రుణాలపై వడ్డీ చెల్లింపులకు పన్ను పూర్తిగా మాఫీ చేయాలని కోరింది. ప్రస్తుతం ఆదాయం పన్ను చట్టం కింద ఇంటి రుణాలు తీసుకున్నవారు రుణాలపై రూ.2 లక్షల వడ్డీ చెల్లింపుపై ఆదాయం పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ మొత్తం వడ్డీ చెల్లింపునకు ఆదాయం పన్ను రాయితీ కల్పించాలని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ అభ్యర్థించారు. క్రెడాయ్ 25వ వార్షికోత్సవం సందర్భంగా రూ.45 లక్షల్లోపు అఫొర్డబుల్ హౌసింగ్ అన్న నిర్వచనాన్ని రూ.75-80 లక్షలకు సవరించాలని కోరారు. అలాగే రూ.75-80 లక్షల్లోపు విలువ గల నిర్మాణంలో ఉన్న ఇండ్ల నిర్మాణాలపై జీఎస్టీ ఒకశాతానికి పరిమితం చేయాలని అభ్యర్థించారు. ఇప్పుడు రూ.45 లక్షల్లోపు విలువ గల ఇండ్ల నిర్మాణంపై జీఎస్టీ ఒక్క శాతం ఉంది. రూ.45 లక్షలపై చిలుకు విలువ గల నిర్మాణంలోని ఇండ్లపై ఐదుశాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనిపై డెవలపర్లు ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ క్లయిమ్ చేసుకునేందుకు నిబంధనలు అనుమతించడం లేదు. 2017లో అఫొర్డబుల్ హౌసింగ్ అంటే రూ.45 లక్షల్లోపు విలువ గల ఇల్లు అని నిర్ణయించారు. కానీ 2017 నుంచి పెరిగిన వార్షిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నా, ఈ పరిమితిని రూ.75-80 లక్షలకు పెంచాలని బొమన్ ఇరానీ కోరారు. జీఎస్టీ తగ్గించడంతోపాటు అఫొర్డబుల్ హౌసింగ్ నిర్వచనాన్ని సవరిస్తే ఇండ్ల కొనుగోలుదారులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ఇక ఇండ్ల నిర్మాణ అనుమతులకు 12 నుంచి 18 నెలల వరకూ టైం పడుతుందని, వేగంగా అనుమతులు ఇచ్చేలా చూడాలని అభ్యర్థించారు.

## బీమా సుగమ్ కోసం రూ.500 కోట్లు



**ముంబై-నవభూమి:** భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) తలపెట్టిన 'బీమా సుగమ్' ప్రాజెక్టుకు రూ.500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా...బీమా సుగమ్ కోసం రూ.500 కోట్లు
ముంబై: భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) తలపెట్టిన 'బీమా సుగమ్' ప్రాజెక్టుకు రూ.500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీమా మంథన్ సదస్సులో బీమా కంపెనీలు ఈ అంచనాకు వచ్చినట్టు సమాచారం. అన్ని రకాల బీమా పాలసీల మార్కెటింగ్, ఇతర సేవలు ఒకే చోట అందించేందుకు ఐఆర్‌డీఏఐ ఈ సింగిల్ విండో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను తలపెట్టింది. ఇందుకు రూ.100 నుంచి రూ.200 కోట్లు ఖర్చవుతుందని మొదట్లో అంచనా వేశారు. తాజా అంచనాల ప్రకారం ఇందుకు ఎంతలేదన్నా రూ.500 కోట్లు ఖర్చవుతుందని కంపెనీలు ఒక అంచనాకు వచ్చాయి.
ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్ తయారీ సంస్థ ఈప్యాక్ ప్రీఫ్యాబ్.. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా, మాంబట్టులో కేవలం 150 గంటల్లో అడ్వాన్స్‌డ్ ప్రీఫ్యాబ్, పీఈబీ టెక్నాలజీతో ఫ్యాక్టరీ బిల్డింగ్ నిర్మాణాన్ని పూర్తి చేసింది.
డ్రోన్ టెక్నాలజీ సంస్థ ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్.. ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్ సేవలను ప్రారంభించింది. ప్రజా రక్షణ, ట్రాఫిక్ నిర్వహణలో ఇది కీలకంగా ఉండనుంది.
గోవాలో ఈ నెల 28 నుంచి 30 వరకు దక్షిణాసియా కాంక్లేవ్ 2024ను నిర్వహిస్తున్నట్లు స్టాన్‌ఫోర్డ్ సీడ్ ట్రాన్సాఫార్మేషన్ నెట్‌వర్క్ ప్రకటించింది. ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఈ సదస్సు ఒక ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడుతుందని స్టాన్‌ఫోర్డ్ సీడ్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్ అభిషేక్ మోదీ అన్నారు.


## శ్రీరామ్ మల్టీ సెక్టార్ రొటేషన్ ఫండ్

**న్యూఢిల్లీ-నవభూమి:** శ్రీరామ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్.. శ్రీరామ్ మల్టీ సెక్టార్ రొటేషన్ ఫండ్ పేరుతో కొత్త ఫండ్‌ను తీసుకువచ్చింది. దేశంలో ఈ తరహా ఫండ్‌ను తీసుకురావటం ఇదే మొదటిసారి. మంచి లాభాల్లో సాగుతున్న రంగాలను గుర్తించి ఎప్పటికప్పుడు పెట్టుబడుల పోర్టుఫోలియోలను మార్చుకుంటూ మధ్య, దీర్ఘకాలంలో మెరుగైన రిటర్నులు అందించే విధంగా ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ ఫండ్‌ను రూపొందించినట్లు శ్రీరామ్ ఏఎంసీ వెల్లడించింది. వివిధ రంగాల మూమెంటమ్ ఆధారంగా ట్రెండింగ్‌లో ఉన్న మూడు నుంచి ఆరు రంగాల్లో ఈ ఫండ్ ప్రధానంగా పెట్టుబడులు పెడుతుంది. పెట్టుబడులు పెట్టే రంగాలను శ్రీరామ్ ఏఎంసీకి చెందిన ఎన్‌హాన్స్‌డ్ క్వాంటమెంటల్ ఇన్వెస్ట్‌మెంట్ (ఈక్యూఐ) ఫ్రేమ్‌వర్క్ ఎంపిక చేస్తుంది. ఈ ఫండ్‌కు నిఫ్టీ 500 ఇండెక్స్ బెంచ్‌మార్క్‌గా ఉంటుంది. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.500. క్రమానుగత పెట్టుబడి (సిప్) రూపంలో కూడా ఇంతే మొత్తం పెట్టుబడిగా పెట్టవచ్చు. ఈ ఫండ్ ముగింపు తేదీ డిసెంబరు 2.

## బ్యాంకు లాకర్లకు జోరుగా డిమాండ్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ రోజుల్లో మనం ఎంత జాగ్రత్తగా ఉంటున్నా.. ఇళ్లల్లో ఉంచే విలువైన వస్తువులకు భద్రత ఉంటుందా అనేది అనుమానమే. ఇండిపెండెంట్ గృహాలైనా, అపార్ట్‌మెంట్స్ అయినా ఎప్పుడు ఏ దొంగ కన్నం వేస్తాడో తెలియని పరిస్థితి. దీంతో ప్రజలు తమ దగ్గర ఉన్న విలువైన వస్తువులు, ఆభరణాలు, కీలక పత్రాలు భద్రపరుచుకునేందుకు బ్యాంక్ లాకర్లను ఆశ్రయిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా బ్యాంకు లాకర్ల కోసం ఎగబడుతున్నారు. దీంతో బ్యాంకుల్లో లాకర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది.
అర్హత : దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు తమ శాఖల్లో లాకర్ సౌకర్యం అందిస్తున్నాయి. మైనర్లు తప్ప, వయోజనులైన ప్రతి ఒక్కరు ఒంటరిగా లేదా ఉమ్మడిగా నిర్ణీత వార్షిక ఫీజుతో ఈ సౌకర్యాన్ని ఎంచుకోవచ్చు. భాగస్వామ్య సంస్థలు, లిమిటెడ్ కంపెనీలు, అసోసియేషన్లు, క్లబ్బులు కూడా తమ పేరు మీద బ్యాంకు లాకర్లను తీసుకోవచ్చు. బ్యాంకు-బ్యాంకు లాకర్‌ను అద్దెకు తీసుకున్న వ్యక్తి/సంస్థల మధ్య ఉండే సంబంధం.. ఏదైనా ఆస్తిని లీజుకు ఇచ్చిన వ్యక్తి-లీజుకు తీసుకున్న వ్యక్తి మధ్య ఉండే సంబంధంలాంటిదే.
నూరు శాతం భద్రత: ఇంట్లో దాచుకునే విలువైన నగ, నట్రా, కీలక పత్రాలకు పూర్తి స్థాయిలో భద్రత ఉండకపోవచ్చు. బ్యాంకు లాకర్లలో దాచుకునే వాటికి మాత్రం పూర్తి భద్రత ఉంటుందనే భరోసాతో ఉండవచ్చు. ఇందుకు చెల్లించే వార్షిక ఫీజు నామమాత్రమే. క్రమం తప్పకుండా వార్షిక ఫీజు చెల్లిస్తూ నిబంధనలు పాటించినంత కాలం బ్యాంకులు కూడా లాకర్‌ను క్లోజ్ చేయవు. కాకపోతే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో లాకర్ దొరకడమే కొద్దిగా కష్టం. ప్రైవేట్ బ్యాంకులతో పోలిస్తే ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎస్‌బీ)ల్లో లాకర్ ఫీజు తక్కువ. దీంతో వీటికి విపరీతమైన డిమాండ్ ఉంది.
నామినేషన్ సదుపాయం: లాకర్‌ను లీజుకు తీసుకున్న వ్యక్తులకు బ్యాంకులు నామినేషన్, సర్వైవర్‌షిప్ సదుపాయాలు కల్పిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ బ్యాంకులు నామినేషన్ సదుపాయాన్ని ఒకరికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. లాకర్ ఒకరి కంటే ఎక్కువ మంది పేరు మీద ఉండి, వారిలో ఒకరు చనిపోతే, ఆ లాకర్, అందులోని వస్తువులు జీవించి ఉన్న మిగతా వ్యక్తులకు వెంటనే సంక్రమించవు. నామినేషన్, సర్వైవర్‌షిప్ క్లాజును ఎంచుకున్నప్పుడు మాత్రమే, ఆ లాకర్‌ను ఆపరేట్ చేసే హక్కు జీవించి ఉన్న మిగతా జాయింట్ హోల్డర్ లేదా నామినీకి సంక్రమిస్తుంది.

# భారీగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..!




**ముంబై-నవభూమి:** దేశ రాజధానిలో బంగారం తులం ధర సోమవారం రూ.1000 క్షీణించి రూ.79,400లకు పడిపోయింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1000 తగ్గి రూ.79,000లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1600 పతనమై రూ.91,700 వద్ద స్థిర పడింది. శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80,400 వద్ద ముగిసింది. కిలో వెండి ధర రూ.93,300 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.1071 తగ్గి రూ.76,545లకు చేరుకున్నది. కిలో వెండి ధర డిసెంబర్ డెలివరీ ధర రూ.1,468 పతనమై రూ.89,300 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 40.80 డాలర్లు పతనమై 2696.40 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.7 శాతం తగ్గి 31.24 డాలర్లు పలికింది.

# ఆకర్షణీయ సిబిల్ స్కోర్‌కు ఆరు సూత్రాలు




**ముంబై-నవభూమి:** ఫైనాన్స్‌లో మూడంకెల క్రెడిట్ స్కోర్‌కు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. మన దేశంలో వ్యక్తులు, కంపెనీల రుణ పరపతిని వారివారి రుణ చరిత్రల ఆధారంగా మదింపు చేయడంలో సిబిల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్) సమాచారాన్ని ప్రధానంగా రుణదాతలు (బ్యాంకులు, ఇతరత్రా ఆర్థిక సంస్థలు) విశ్వసిస్తున్నారు. 300 నుంచి 900 వరకు క్రెడిట్ స్కోర్లను సిబిల్ ఇస్తున్నది. రుణాలు, క్రెడిట్ కార్డులు తదితర రుణ సదుపాయాల కల్పనలో వ్యక్తులు, సంస్థల అర్హతను నిర్ధారించడంలో ఈ స్కోరే కీలకం. అధిక స్కోర్ రుణగ్రహీతల ఆర్థిక పరిపుష్ఠికి నిదర్శనంగా నిలుస్తుంది. దీంతో రుణాలు సులభంగా లభిస్తాయి. పైగా తక్కువ వడ్డీరేటుకే దొరుకుతాయి. అలాగే స్కోర్ తగ్గితే రుణ లభ్యత అవకాశాలు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయి. వడ్డీరేట్లూ ఎక్కువగానే పడుతాయి. సిబిల్ స్కోర్ 750, అం తకన్నా ఎక్కువగా ఉంటే వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులను విరివిగా అందుకోవచ్చు. ఒకవేళ స్కోర్ 685 కంటే తక్కువగా ఉంటే బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు రుణాలిచ్చేందుకు వెనుకాడుతాయి. కాబట్టి ఆకర్షణీయ సిబిల్ స్కోర్ కూడా ఆర్థిక లక్ష్యాల్లో ప్రధానమే.
స్కోర్ పెంపునకు మార్గాలు

**సకాలంలో చెల్లింపులు**
క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే అంశాల్లో సకాలంలో జరిపే చెల్లింపులు కీలకం. తీసుకున్న రుణాలను గడువులోగా చెల్లించడం, వాటి ఈఎంఐలను నిర్ణీత తేదీల్లో మిస్సవ్వకుండా చూసుకోవడం ముఖ్యం. పేమెంట్లలో ఆలస్యం క్రెడిట్ స్కోర్‌ను వేగంగా తగ్గించడమేగాక, డిఫాల్టర్ (ఎగవేతదారు లేదా మొండి బకాయి)గా మార్చే ప్రమాదమూ ఉన్నది. దీనివల్ల భవిష్యత్తులో రుణ సదుపాయాలను అందుకోవడం కష్టమవుతుంది. ముఖ్యంగా గృహ, వాహన రుణాలు పొందడం పెద్ద సమస్యగానే పరిణమిస్తుంది.

**పరిమితంగా రుణాలు**
రుణాలను పరిమితంగా తీసుకోవడమే ఉత్తమం. మనకున్న రుణ పరిమితిలో దాదాపు 30 శాతాన్ని మాత్రమే వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే క్రెడిట్ స్కోర్ బాగుంటుందని చెప్తున్నారు. సామర్థ్యానికి మించి ఉండే రుణ భారం వల్ల ఇబ్బందులు తప్పవు. కనుక అత్యవసరమైతే తప్ప రుణాల జోలికి వెళ్లకుండా ఉండటమే తెలివైన పని. అంతేగాక కీలకమైన గృహ రుణాల వంటి వాటికి అర్హత అనేది ఉంటుంది. కాబట్టి ప్రతీ చిన్న అవసరానికి అప్పులు చేయకుండా ఉండాలి.

**అప్పుల అన్వేషణ వద్దు**
కొత్త రుణాల కోసం తరచూ అన్వేషించడం కూడా మన క్రెడిట్ స్కోర్‌ను రిస్కులో పడేస్తుంది. రుణాల కోసం ఎక్కువగా వాకబు చేయడం వల్ల మన ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న సంకేతాలు క్రెడిట్ బ్యూరో సంస్థలకు వెళ్తాయి. దీనివల్ల మన క్రెడిట్ స్కోర్ తగ్గిపోతూ ఉంటుంది. కాబట్టి అవసరం ఉన్నా.. లేకున్నా.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల వద్దకు వెళ్లి రుణాల కోసం ప్రయత్నించకండి. దానివల్ల రుణదాతలు మీ రుణ చరిత్రను పరిశీలిస్తూ ఉంటారు. పదేపదే ఈ పని జరిగితే అది మీకే నష్టం.

**పొరపాట్లను సరిచేయాలి**
క్రెడిట్ స్కోర్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలి. అప్పుడప్పుడు మనం తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పటికీ ఆ సమాచారం క్రెడిట్ బ్యూరోకు ఉండదు. దానివల్ల మన క్రెడిట్ స్కోర్ పెరగకుండా ఉంటుంది. అలాంటప్పుడు రుణదాత (బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ)లను సంప్రదిస్తే ఫలితం ఉంటుంది. ఇక ఇప్పుడు ఆన్‌లైన్‌లో చాలా ఏజెన్సీలు ఉచితంగానే మనకు క్రెడిట్ స్కోర్‌ను తెలియజేస్తున్నాయి. కనుక తరచూ మన స్కోర్‌ను చెక్ చేసుకోవడం ఉత్తమం.

**గ్యారంటీలకు దూరంగా..**
గ్యారంటీలకు దూరంగా ఉండాలి. మనలో చాలామంది స్నేహితులనో, బంధువులనో, తెలిసినవారు లేదా ఇరుగుపొరుగువారంటూ వారి రుణాలకు పూచికత్తు సంతకాలు చేస్తూ ఉంటాం. కానీ ఇదంత శ్రేయస్కరం కాదని ఆర్థిక నిపుణులు, బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. ఒకవేళ వారు తీసుకున్న రుణాలను చెల్లించకపోతే ఆ రుణ భారం మీ మీద పడుతుంది. ఆ రిస్కు పెరిగితే ఆటోమేటిగ్గా మీ క్రెడిట్ స్కోర్ సైతం క్షీణిస్తూ పోతుందన్న విషయం మరువద్దు. అందుకే తప్పని పరిస్థితుల్లో తప్ప వీలైనంత వరకు గ్యారంటీలకు దూరంగా ఉండాలి.

**సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు**
సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు వ్యక్తుల క్రెడిట్ స్కోర్‌ను పెంచడంలో దోహదపడుతాయి. సాధారణ క్రెడిట్ కార్డుల మాదిరి కాకుండా ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు మీరు చేసే డిపాజిట్ల ఆధారంగా లభిస్తాయి. పరిమిత రుణ చరిత్ర ఉన్నవారు, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారు వీటిని తీసుకొని మెరుగైన స్కోర్‌ను సాధించవచ్చు. మీరెంత నగదు డిపాజిట్ చేస్తే.. దానికి సమాన స్థాయిలోనే సదరు క్రెడిట్ కార్డు రుణ సదుపాయ పరిమితి ఉంటుంది. సకాలంలో కార్డు బిల్లులను చెల్లిస్తూపోతే స్కోర్ క్రమేణా పెరుగుతూపోతుంది.

# పిల్లల విద్య కోసం.. ఇలా పొదుపు చేసేద్దాం..



**న్యూఢిల్లీ-నవభూమి:** పిల్లల విద్య కోసం ప్రణాళిక అనేది తల్లిదండ్రులకున్న అత్యంత కీలక ఆర్థికాంశం. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడే వారి ఉన్నత విద్య ఖర్చుల కోసం పొదుపు చేయడం ఎంతో తెలివైన పని. అయితే అందుకున్న మార్గాలను పరిశీలిస్తే..

**ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్లు**
పిల్లల ఉన్నత విద్య వంటి దీర్ఘకాల లక్ష్యాల కోసం స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు సరైన నిర్ణయమనే చెప్పవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టవచ్చు.

**హైబ్రిడ్ ఫండ్స్**
హైబ్రిడ్ ఫండ్స్.. అటు ఈక్విటీల్లో, ఇటు డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. వీటిలో రిస్క్, రిటర్న్లు అనేవి సమతూకంగా ఉంటాయి.


**విద్యా పథకాలు**
వివిధ మ్యూచువల్ ఫండ్స్ పిల్లల విద్య కోసం రకరకాల పథకాలను ఆఫర్ చేస్తున్నాయి. ఇవి ఈక్విటీలు, రుణ లేదా బంగారాల్లో పెట్టుబడులు పెడుతాయి.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లు**
తక్కువ రాబడులను అందించినా.. సురక్షిత పెట్టుబడులుగా వీటిని చెప్పుకోవచ్చు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చితే వీటిలో రిస్క్ ఉండదు. కచ్చితమైన రాబడులుంటాయి.

**విద్యా రుణాలు**
ట్యూషన్ ఫీజులు, రోజువారీ జీవన ఖర్చులు, ఇతరత్రా వ్యయాలను ఈ విద్యా రుణాలతో అధిగమించవచ్చు. పిల్లల విద్య పూర్తయిన తర్వాత తిరిగి చెల్లించేలా మారటోరియం పీరియడ్‌కు వీలుంటుంది. అంతేగాక పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80ఈ ద్వారా రుణగ్రహీతలు పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు.

**బీమా ప్లాన్లు**
చైల్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లు.. అటు పెట్టుబడి, ఇటు బీమా సదుపాయంతో ఉంటాయి. ఒకవేళ పాలసీదారు దురదృష్టవశాత్తు చనిపోతే ఒకేసారి పెద్దమొత్తంలో కుటుంబీకులకు ధన సాయం లభిస్తుంది.

## బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



**ముంబై-నవభూమి:** బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? ఇటీవల వరుసగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దీపావళికి ముందు రూ.80 వేల పైకి చేరిన బంగారం ఆ తర్వాత క్రమంగా తగ్గింది. గత వారం రూ.76 వేల స్థాయికి పడిపోయింది. అయితే ఈ వారంలో మళ్లీ బంగారం ధరలు పైకి ఎగబాకాయి. మళ్లీ రూ.80 వేల స్థాయికి చేరుకున్నాయి. దేశంలో పెళ్లిళ్ల సీజన్ కావడంతో చాలా మంది బంగారం కొనుగోళ్లు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 25న) ఉదయం 7.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 79, 400కి చేరింది.
ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 79, 780కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 140కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 72, 990కి చేరింది. వెండి ధరలు కూడా భారీగా తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.
దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)
హైదరాబాద్‌లో రూ. 79, 630, రూ. 72, 990
విజయవాడలో రూ. 79, 630, రూ. 72, 990
ఢిల్లీలో రూ. 79, 780, రూ. 73, 140
ముంబైలో రూ. 79, 630, రూ. 72, 990
వడోదరలో రూ. 79, 680, రూ. 73, 040
కోల్‌కతాలో రూ. 79, 630, రూ. 72, 990
చెన్నైలో రూ. 79, 630, రూ. 72, 990
బెంగళూరులో రూ. 79, 630, రూ. 72, 990
కేరళలో రూ. 79, 630, రూ. 72, 990
పుణెలో రూ. 79, 630, రూ. 72, 990
ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 1, 01, 000
విజయవాడలో రూ. 1, 01, 000
ఢిల్లీలో రూ. 92, 000
చెన్నైలో రూ. 1, 00, 000
కోల్‌కతాలో రూ. 91, 000
కేరళలో రూ. 1, 00, 000
ముంబైలో రూ. 91, 000
బెంగళూరులో రూ. 91, 000
భువనేశ్వర్‌లో రూ. 1, 00, 000
వడోదరలో రూ. 91, 000
అహ్మదాబాద్‌లో రూ. 91, 000

## దీన్ దయాళ్ క్షేత్రంలో అరకొర ఉత్పత్తితో ఓఎన్‌జీసీకి తిప్పలు

**న్యూఢిల్లీ-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ తీరంలోని కృష్ణా-గోదావరి (కేజీ) బేసిన్‌లో ఉన్న దీన్ దయాళ్ సహజ వాయువు క్షేత్రం.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీకి పెద్ద గుదిబండలా మారింది. భారీ గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయనే పేరుతో గుజరాత్ ప్రభుత్వ రంగ సంస్థ గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (జీఎస్‌పీసీఎల్) ఈ గ్యాస్ ఫీల్డ్‌ను 2017 జూలైలో ఓఎన్‌జీసీకి అంటగట్టింది. అంతకు ముందే జీఎస్‌పీసీ ఈ సహజ వాయు క్షేత్రంలో తనకున్న 80 శాతం వాటాలో 50 శాతం ఇస్తానన్నా ఓఎన్‌జీసీ తిరస్కరించింది. అయితే 2017కు వచ్చేసరికి పరిస్థితి మారిపోయింది. దీన్ దయాళ్ ఫీల్డ్ ఈక్విటీలో తనకున్న మొత్తం 80 శాతం వాటాను జీఎస్‌పీసీ.. ఓఎన్‌జీసీకి రూ.7,738 కోట్లకు విక్రయించింది. జీఎస్‌పీసీఎల్ ఈ గ్యాస్ ఫీల్డ్‌లో 20 లక్షల కోట్ల ఘనపుటడుగుల (టీసీఎఫ్) గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్టు, దీన్నుంచి రోజూ 20 కోట్ల ప్రామాణిక ఘనపుటడుగుల (ఎంఎస్‌సీఎఫ్‌పీడీ) గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చని మొదట్లో గ్యాస్ కొట్టింది. ఓఎన్‌జీసీకి తన 80 శాతం వాటా అమ్మే నాటికే జీఎస్‌పీసీ ఈ క్షేత్రంలో మూడు గ్యాస్ బావులు తవ్వింది. ఓఎన్‌జీసీ చేతికి వచ్చాక మరో ఏడు బావులు తవ్వారు. సాంకేతిక సమస్యలతో ఇందులో మూడు బావుల డ్రిల్లింగ్ మ?ధ్యలోనే ఆపేశారు. పూర్తి చేసిన మిగతా నాలుగు బావుల్లోనూ రోజువారీ గ్యాస్ ఉత్పత్తి 1.45 ఎంఎస్‌సీఎఫ్‌పీడీ మించడం లేదు. ఖర్చు బారెడు..తన చేతికి వచ్చాక ఓఎన్‌జీసీ.. దీన్ దయాళ్ క్షేత్రం ఫీల్డ్ అభివృద్ధి కోసం పెద్ద మొత్తమే ఖర్చు చేసింది. ఈ కొనుగోలుతో జీఎస్‌పీసీఎల్ మాత్రం తన అప్పుల భారం కుదించుకుంది. ఓఎన్‌జీసీ మాత్రం తన మిగులు నిధుల్లో ఎక్కువ భాగం ఇందుకోసం ఖర్చు చేయాల్సి వచ్చింది. మంచి ఆర్థిక స్థోమత, టెక్నాలజీ ఉన్న ఏదైనా సంస్థ ముందుకు వస్తే భాగస్వామ్యంతో దీన్ దయాళ్ గ్యాస్ ఫీల్డ్‌ను అభివృద్ధి చేయాలని ఓఎన్‌జీసీ చూస్తోంది.



## రష్యా విమానంలో మంటలు.. ప్రయాణికులు, సిబ్బందికి తప్పిన ముప్పు



**అంకారా: -నవభూమి:**రష్యా విమానంలో మంట లు చెలరేగాయి. ఈ నేపథ్యంలో అందులోని ప్రయాణికులు, సిబ్బంది భయాందోళన చెందారు. అయితే ఎమర్జెన్సీ డోర్ ద్వారా వారు బయటపడ్డారు. దీంతో వారికి ముప్పు తప్పింది. టర్కీలోని అంటాల్య విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. రష్యాలోని అజిముత్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన సుఖోయ్ సూపర్‌జెట్ ప్యాసింజర్ విమానం గాలి దుమారానికి ప్రభావితమైంది. దీంతో అంటాల్య విమానాశ్రయంలో ల్యాండింగ్ సందర్భంగా విమానం ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి.కాగా, ఆ విమానంలోని 89 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఎమర్జెన్సీ డోర్ ద్వారా బయటపడ్డారు. దీంతో వారికి ప్రమాదం తప్పింది. ఫైర్ కంట్రోల్ వాహనాలు ఆ విమానం వద్దకు చేరుకున్నాయి. మంటలను ఆర్పివేశాయి. మరోవైపు రష్యా ఫెడరల్ ఏవియేషన్ అథారిటీ రోసావియాట్సియా ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టింది. కాగా, విమానంలో మంటలు చెలరేగిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## అండమాన్ తీరంలో 5 టన్నుల డ్రగ్స్ స్వాధీనం.. కోస్ట్ గార్డ్ చరిత్రలో ఇదే అత్యధికం




**న్యూఢిల్లీ-నవభూమి:** అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఫిషింగ్ బోట్ నుంచి దాదాపు 5 టన్నుల డ్రగ్స్‌ను ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి అని రక్షణ అధికారులు తెలిపారు. 'అండమాన్ తీరంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. సుమారు 5 టన్నుల డ్రగ్స్‌ను పట్టుకుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి' అని డిఫెన్స్ అధికారి ఒకరు తెలిపారు.

## నెతన్యాహుకు మరణదండన విధించండి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ డిమాండ్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు , మాజీ రక్షణ మంత్రి గ్యాలెంట్‌లకు ఐసీసీ అరెస్ట్ వారెంట్ జారీపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్రంగా స్పందించారు. యుద్ధ నేరాలకు పాల్పడ్డ నెతన్యాహు, గ్యాలెంట్‌లకు కేవలం అరెస్ట్ వారెంట్ సరిపోదని, వారికి మరణదండన విధించాలని ఆయన డిమాండ్ చేశారు.నెతన్యాహు, గ్యాలెంట్‌లకు ఇటీవల అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్ట్ వారెంట్‌లు జారీచేసింది. ఈ అరెస్ట్ వారెంట్‌లపై ఖమేనీ సోమవారం స్పందిస్తూ అది చాలా తక్కువ అని, వారికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సోమవారం బసిజ్ పారామిలిటరీ ఫోర్స్‌ను ఉద్దేశించి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రసంగించారు. గాజా, లెబనాన్‌లో ప్రజల ఇళ్లపై బాంబులు వేయడం విజయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

## గౌతమ్ అదానీకి మరో ఎదురుదెబ్బ.. విద్యుత్తు ఒప్పందాలను సమీక్షిస్తామన్న బంగ్లాదేశ్



**ఢాకా -నవభూమి:** గౌతమ్ అదానీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. సౌర విద్యుత్తు కాంట్రాక్టులు పొందేందుకు రూ.2,200 కోట్ల లంచం ఇచ్చారన్న ఆరోపణలపై అదానీపై అమెరికాలో కేసు నమోదైన నేపథ్యంలో అదానీ గ్రూప్‌తో విద్యుత్తు ఒప్పందాలను రద్దు చేసుకుంటున్నట్టు ఇప్పటికే కెన్యా ప్రకటించగా, తాజాగా బంగ్లాదేశ్ కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. అదానీ కంపెనీతో మునుపటి హసీనా ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు ఒప్పందాన్ని సమీక్షించనున్నట్టు తాజాగా తాత్కాలిక ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. విద్యుదుత్పత్తి ఒప్పందాలను సమీక్షించేందుకు లీగల్, ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీని నియమించాలని విద్యుత్తు, ఇంధనం, ఖనిజ వనరుల శాఖపై జాతీయ సమీక్షా కమిటీ సిఫారసు చేసిందని తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది. ఈ కమిటీ ప్రస్తుతం ఏడు మేజర్ ఎనర్జీ, పవర్ ప్రాజెక్టులను సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వీటిలో అదానీ గ్రూప్ యాజమాన్యంలోని బీఐఎఫ్‌పీసీఎల్ 1234.4 మెగావాట్ల కంపెనీ కూడా ఉన్నట్లు వివరించింది.

**సుప్రీంకు చేరిన అదానీ 'అమెరికా' కేసు**

పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీపై అమెరికాలో నమోదైన కేసుపై దర్యాప్తు జరపాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంలో దాఖలైన పిటిషన్లపై జరుగుతున్న విచారణలో భాగంగా ఈ పిటిషన్‌ను అడ్వకేట్ విశాల్ తివారీ దాఖలు చేశారు. అదానీ గ్రూప్ స్టాక్ ధరల మాయాజాలానికి పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపించిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ భారత్‌లో సౌర విద్యుత్తు కాంట్రాక్టులను పొందడం కోసం కొందరు నేతలకు రూ.2,200 కోట్ల మేరకు లంచాలు ఇచ్చినట్లు అమెరికా న్యాయ శాఖ తాజాగా ఆరోపించింది. దీనిపై అమెరికన్ కోర్టు సమన్లు కూడా పంపింది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తోసిపుచ్చింది. అన్ని చట్టాలకు అనుగుణంగానే కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని తెలిపింది. విశాల్ తివారీ తాజాగా సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో, అదానీపై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని చెప్పారు. వీటిపై భారతీయ వ్యవస్థల చేత దర్యాప్తు చేయించాలని కోరారు.

## అదానీ లంచం వ్యవహారంలో జగన్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదు: బీవీ రాఘవులు




**న్యూఢిల్లీ-నవభూమి:**అదానీ నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు లంచాలు అందాయనే ఆరోపణలు ఏపీ రాజకీయాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశంపై సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘులువు స్పందిస్తూ... అదానీ గ్రూప్ నుంచి లంచాలు తీసుకున్నారనే ఆరోపణలపై జగన్ ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. ఈ లంచాల వ్యవహారం అతిపెద్ద కుంభకోణమని చెప్పారు. అదానీతో కుమ్మక్కైన జగన్ ప్రజలపై భారం మోపేలా చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ప్రతిపక్ష నేతలపై సీబీఐ, ఈడీలను ప్రయోగించే ప్రధాని మోదీ... జగన్ ను ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. జగన్, అదానీల లావాదేవీలపై లోతుగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లంచాలపై పార్లమెంటులో చర్చించాలని... జేపీసీతో విచారణ జరిపించాలని కోరారు.

# ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అదుపులోకి తీసుకున్న అరెస్ట్ చేసిన బంగ్లా ప్రభుత్వం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** హిందువులపై జరిగిన అకృత్యాలను నిరసించిన ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుపై బంగ్లాదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢాకా నుంచి చిట్టగాంగ్ వెళ్లేందుకు ఆయన సోమవారం హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోగా.. అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా చిన్మయ్ ప్రభుత్వం ర్యాలీలు నిర్వహిస్తూ తాత్కాలిక ప్రభుత్వం తీరుపై విరుచుకుపడ్డారు. చిన్మయ్ ప్రభు బంగ్లాదేశ్‌లోని సనాతన్ జాగరణ్ మంచ్ ప్రతినిధిగా ఉన్నారు. అక్టోబర్ 30న బంగ్లాదేశ్‌లో జాతీయ జెండాను అవమానించినందుకు చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుతో సహా 13 మందిపై దేశద్రోహ చట్టం కింద కేసు నమోదైంది.ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. అక్టోబర్ 25న లాల్దిఘి ర్యాలీలో బంగ్లాదేశ్ జాతీయ జెండా కంటే ఎత్తున ఇస్కాన్‌కు చెందిన కాషాయరంగు జెండా ఎత్తులో ఎగురవేశారు. ఈ క్రమంలోనే పలువురిపై దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. ఆగస్టులో బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆమెకు వ్యతిరేకంగా పోరాటం సాగింది. దాంతో ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేసి.. భారత్‌కు చేరుకున్నారు. షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత, మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరింది. ఆ తర్వాత బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు పెరిగాయి. దీనికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి.అక్టోబర్ నుంచి సనాతన్ జాగరణ్ మంచ్ చిట్టగాంగ్‌లో మైనారిటీల రక్షణ, హక్కులను డిమాండ్ చేస్తూ నిరసనలు మొదలుపెట్టింది. ఇందులో చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభు పాల్గొని.. తాత్కాలిక ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. హిందూ మైనారిటీలు కోసం ఎనిమిది ప్రధాన డిమాండ్లపై గళాన్ని వినిపించారు. మైనారిటీలపై నేరాలకు పాల్పడే వ్యక్తులను విచారించేందుకు ట్రిబ్యునల్ ఏర్పాటు, బాధితులకు పరిహారం, పునరావాసం, మైనారిటీ రక్షణ చట్టం అమలు, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు, విద్యాసంస్థలు, హాస్టళ్లలో మైనారిటీలకు ప్రార్థనా స్థలాలు, పూజాగృహాల నిర్మాణంపై గళం విప్పారు. హిందూ, బౌద్ధ, క్రైస్తవ, సంక్షేమ ట్రస్టులకు ఆస్తి బదిలీ చట్టం అమలు, పాలీ-సంస్కృత విద్యా మండలి ఆధునీకరణ, దుర్గాపూజ సందర్భంగా ఐదు రోజుల సెలవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆయుష్మాన్ భారత్‌తో వయో వృద్ధులకు ఆరోగ్య రక్ష.. కుటుంబంలో ఒకరి కన్నా ఎక్కువ మంది అర్హులు ఉంటే?




**న్యూఢిల్లీ-నవభూమి:**వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొన్నేండ్ల క్రితం ప్రారంభించారు. 70 ఏండ్లు, అంతకన్నా ఎక్కువ వయసు గలవారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. ఆర్థిక స్థోమతతో సంబంధం లేదు. ఆధార్ కార్డు ఉంటే చాలు. కుటుంబంలోని వయోవృద్ధులు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సను పొందవచ్చు. దేశంలోని 4.5 కోట్ల కుటుంబాల్లో ఉన్న సుమారు 6 కోట్ల మంది వృద్ధులు ఈ పథకానికి అర్హులు. ఒకే కుటుంబంలో ఒకరి కన్నా ఎక్కువ మంది అర్హులు ఉంటే, వారంతా కలిసి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స పొందవచ్చు. అంటే, కుటుంబానికి రూ.5 లక్షల వరకు మాత్రమే లబ్ధి పొందడానికి వీలవుతుంది.

**ఆయుష్మాన్ వయ్ వందన కార్డ్**

70 ఏండ్లు, అంతకన్నా ఎక్కువ వయసు గలవారు, వారి ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా, ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై సీనియర్ సిటిజన్ పథకంలో చేరవచ్చు. ఈ పథకంలో చేరినవారికి ప్రత్యేకంగా ఆయుష్మాన్ వయ్ వందన కార్డును అందజేస్తారు.

**ఆధార్ తప్పనిసరి**

ఆయుష్మాన్ వయ్ వందన కార్డును నమోదు చేయించుకోవడానికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. వయసు నిర్ధారణకు ఇది తప్పనిసరి. వృద్ధుల ఆర్థిక స్తోమతతో సంబంధం లేదు.

**ఏయే పత్రాలు అవసరం?**

ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై సీనియర్ సిటిజన్ పథకంలో చేరడానికి ఆధార్ సరిపోతుంది. ఇతర డాక్యుమెంట్లు అక్కర్లేదు.

**చేరిన వెంటనే చికిత్స పొందవచ్చా?**

పీఎంజేఏవై పథకంలో చేరిన మొదటి రోజు నుంచి చికిత్స పొందడానికి అర్హులే. చికిత్స కోసం వెయిటింగ్ పీరియడ్ నిబంధన లేదు. కాబట్టి ఈ బీమా కవరేజ్ తక్షణమే ప్రారంభమవుతుంది.

**బదిలీ అవకాశం లేదు**

ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం నుంచి వైదొలగి, పీఎంజేఏవైలో చేరినవారు మళ్లీ ఆ ప్రభుత్వ ఆరోగ్య పథకానికి మారడానికి వీలుండదు. పీఎంజేఏవైలోనే కొనసాగాలి.

**దరఖాస్తు ఎలా చేసుకోవాలి?**

www.beneficiary.nha.gov.in పోర్టల్ ద్వారా పీఎంజేఏవై పథకానికి దరఖాస్తు చేయవచ్చు. ఆండ్రాయిడ్ యూజర్లు ఆయుష్మాన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఒకే కుటుంబంలో ఇద్దరు లేదా ముగ్గురు అర్హులు ఉంటే ఎలా?**


ఒకే కుటుంబంలో ఒకరి కన్నా ఎక్కువ మంది అర్హులు ఉంటే, మొదటి వ్యక్తి వివరాలను ముందుగా నమోదు చేయాలి. ఆ తర్వాత 'యాడ్ మెంబర్'పై క్లిక్ చేసి మరొకరి వివరాలను నమోదు చేయాలి. ఒక్కొక్కరికి వేర్వేరుగా నమోదు చేయనక్కర్లేదు.

## పేద దేశాలకు 300 బిలియన్ డాలర్ల పర్యావరణ ప్యాకేజీ




**బాకు-నవభూమి:**అజర్‌బైజాన్‌లో బాకు వేదికగా ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తున్న వాతావరణ సదస్సులో కీలక ఒప్పందం కుదిరింది. ఆదివారం వాడివేడిగా సాగిన చర్చల నడుమ 200 దేశాలు వాతావరణ ఒప్పందాన్ని ఆమోదించాయి. భూతాపాన్ని అరికట్టేందుకు సంపన్న దేశాలు..పేద దేశాలకు చెల్లించాల్సిన మొత్తాన్ని తాజా ఒప్పందం 300 బిలియన్ డాలర్లకు(సుమారుగా రూ.25లక్షల కోట్లు) పెంచింది. వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వచ్చే ఒప్పందానికి సంబంధించి ధనిక దేశాల ఆర్థిక సాయం 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్న భారత్ సహా వివిధ దేశాల డిమాండ్ నెరవేరలేదు. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లను, తీవ్రతను పర్యావరణ ప్యాకేజ్ పరిష్కరించదని భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది.

# గూగుల్ మ్యాప్స్‌పై కేసు వేయొచ్చా..?




**హైదరాబాద్-నవభూమి:**సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రానికి చేరుకునేందుకు పలువురు విద్యార్థులు గూగుల్ మ్యాప్‌ను ఆశ్రయించారు. దానిని అనుసరించి.. మరో ప్రాంతానికి వెళ్లారు. ఆ క్రమంలో వారు పరీక్ష కేంద్రానికి చేరుకోలేదన్న విషయం తెలుసుకుని నిరాశ చెందారు. ఈ ఘటన మహారాష్ట్రలో చోటు చేసుకుంది.మరో చోటు గూగుల్ మ్యాప్‌ను వాహనదారులు ఆశ్రయించారు. దీంతో వారి వాహనం నదిలోకి దూసుకు వెళ్లింది. వెంటనే అప్రమత్తం కావడంతో.. ప్రాణాలతో ఆ వాహనంలో ప్రయాణిస్తున్న వారు బతికి బయటపడ్డారు. ఈ ఘటన కేరళలో జరిగింది. తాజాగా కారులో ప్రయాణిస్తున్న వారు గూగుల్ మ్యాప్‌ను గుడ్డిగా నమ్మి దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఇటీవల చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న ఓ కుటుంబం.. గూగుల్ మ్యాప్స్ అనుసరించింది. తీవ్ర పొగమంచు నేపథ్యంలో వారు జీపీఎస్‌ను ప్రామాణికంగా తీసుకున్నారు. దీంతో వారు ప్రయాణిస్తున్న వాహనం.. నిర్మాణంలో ఉన్న వంతెన మీదకు వెళ్లింది. దీంతో ఆ కారు నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే గూగుల్ మ్యాప్ అనుసరించడం వల్లే సదరు కుటుంబం ప్రాణాలు కోల్పోయిందని పోలీస్ ఉన్నతాధికారి వెల్లడించడం గమనార్హం. మరి అలాంటి వేళ.. గూగుల్ మ్యాప్ మీద కేసు నమోదు చేస్తారా? అనే ప్రశ్న సర్వత్ర ఉత్పన్నమవుతుంది.దేశంలోనే కాదు.. ప్రపంచంలో సైతం గూగుల్ మ్యాప్స్ అనుసరించి ప్రయాణించడం వల్ల పలువురు దుర్మరణం పాలవుతున్నారు. దీంతో ఈ మ్యాప్స్‌పై కేసు నమోదు చేసి.. పోలీసులు చర్యలు చేపడతారా? అనే సందేహం అయితే పలువురిలో వ్యక్తమవుతుంది. అయితే ఇప్పటికే పలువురు గూగుల్ మ్యాప్‌పై ఫిర్యాదు చేశారు. మరి పోలీసులు చర్యలు చేపట్టారా? అంటే మాత్రం ఆలోచించాల్సిందే. ఎందుకంటే.. గూగుల్? మ్యాప్స్ కాపురాలు కూల్చుతోందంటూ తమిళనాడుకు చెందిన చంద్రశేఖరన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నాగపట్టణం జిల్లా మైలదురైకి చెందిన అతడి ఫోన్?లో గూగుల్ మ్యాప్స్? యాప్?ఉంది. అతడి కదలికలను భార్య ఎప్పటికప్పుడు గమనించేది. దీంతో అతడికి మనశ్శాంతి కరువైంది. దాంతో అతడు స్థానిక పోలీస్? స్టేషన్‌లో గూగుల్ మ్యాప్‌పై ఫిర్యాదు చేశారు. తన ప్రశాంతతకు భంగం కలిగించిన గూగుల్ మ్యాప్స్ పరిహారం చెల్లించాలని ఆతడు డిమాండ్? చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు ఎంత పురోగతి సాధించారంటే మాత్రం సందేహమే వ్యక్తమవుతుంది.

ఇక గతేడాది సెప్టెంబర్‌లో అమెరికాలో సేల్స్‌మేన్ ఫిలిప్ పాక్సన్.. తన స్నేహితుడి నివాసంలో జన్మదిన వేడుకలకు హాజరయ్యాడు. అనంతరం ఇంటికి బయల్దేరాడు. ఆ క్రమంలో వర్షం భారీగా కురుస్తుంది. ఆ ప్రాంతం కొత్త కావడం... అదీ రాత్రి కావడంతో గూగుల్ మ్యాప్స్ అనుసరిస్తూ కారు డ్రైవింగ్ చేశాడు. దీంతో సగం కూలిపోయిన బ్రిడ్జిపైకి అతడి కారు వెళ్లింది. అనంతరం 20 అడుగుల ఎత్తు నుంచి కారు కింద పడిపోయింది. దీంతో కారు నదిలో మునిగి ఫిలిప్ పాక్సన్ మరణించారు. దాంతో అతడి భార్య గూగుల్ మ్యాప్ కారణంగానే తన భర్త చనిపోయాడని ఆరోపించింది. ఆ క్రమంలో గూగుల్ మ్యాప్స్‌పై ఆమె యూఎస్ కోర్టులో దావా వేసింది. అయితే ఈ కేసు నమోదు చేసి దాదాపు ఏడాది దాటింది. కానీ ఈ కేసులో పురోగతి ఎంత వరకు వచ్చిందంటే.. చెప్పడం కష్టం.అలాంటి వేళ గూగుల్ మ్యాప్స్‌పై ఫిర్యాదు చేస్తే.. పోలీసులు కేసు నమోదు అయితే చేస్తారు కానీ.. ఫలితం మాత్రం ఎలా ఉంటుదన్నది మాత్రం ఎవరు చెప్పలేరనే వాదనకు ఈ ఘటనలు బలం చేకూరుస్తున్నాయనే వాదన సర్వత్రా వినిపిస్తుంది.

## రష్యా సైన్యంలోకి నిరుపేద యెమెన్ యువత




**మాస్కో -నవభూమి:** ఉక్రెయిన్‌పై యుద్ధం కోసం రష్యా కిరాయి సైన్యాన్ని నియమించుకుంటున్నది. ఓ ప్రముఖ మీడియా సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం, యెమెన్ నుంచి వందలాది మంది యువతను అక్రమ మార్గాల్లో రప్పిస్తున్నది. దీనికోసం హౌతీకి అనుబంధంగా ఉన్న ఓ కంపెనీ సేవలను వినియోగించుకుంటున్నది. భారత్, నేపాల్ యువతను ప్రలోభపెట్టినట్లుగానే వీరిని కూడా అనేక ఆశలు చూపించి తీసుకొస్తున్నది. రష్యన్ పౌరసత్వంతోపాటు అత్యధిక జీతాలు ఇస్తామని చెప్తున్నది. ఈ నేపథ్యంలో ఇరాన్, దాని మద్దతుగల ఉగ్రవాద సంస్థలతో రష్యాకు సాన్నిహిత్యం పెరుగుతున్నట్లు స్పష్టమవుతున్నది.

## ఇస్లామాబాద్‌లో లాక్‌డౌన్: పీటీఐ నిరసన నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం




**ఇస్లామాబాద్-నవభూమి:**పాకిస్థాన్ ప్రభుత్వం దేశ రాజధాని ఇస్లామాబాద్‌లో ఆదివారం భారీగా భద్రతా దళాలను మోహరించింది. రోడ్లను మూసివేసి, మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపేసింది. జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను విడుదల చేయాలంటూ ఆయన మద్దతుదారులు ఆదివారం ఇస్లామాబాద్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. బానిసత్వ సంకెళ్లను తెంచేందుకు చేస్తున్న ఈ నిరసన కవాతులో ప్రజలు పాల్గొనాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీటీఐ పిలుపునిచ్చింది.ఇమ్రాన్ ఖాన్ భార్య బుష్రా బీబీ, ఖైబర్ పఖ్తుంఖా ముఖ్యమంత్రి అలీ అమీన్ ఈ కవాతుకు నేతృత్వం వహించనున్నారు. పాక్‌లోనూ బంగ్లాదేశ్‌లా సామూహిక నిరసన ప్రదర్శన జరిగే అవకాశం ఉన్నదని అమీన్ హెచ్చరించారు. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు తమ పార్టీ ఇతర నాయకులను జైళ్ల నుంచి విడుదల చేయాలని, ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ నుంచి దొంగిలించిన మెజారిటీని పునరుద్ధరించాలని, ఉన్నత స్థాయి జడ్జీల నియామకంలో చట్టసభల సభ్యులకు గల అధికారులను పునరుద్ధరించాలని పీటీఐ డిమాండ్ చేస్తున్నది.

# ఇన్సులిన్ ఇంజెక్షన్లకు ఆ మాత్రతో చెల్లు!



**న్యూయార్క్: -నవభూమి:** సముద్రంలో స్క్విడ్ చేప కదిలే విధానాన్ని ఎప్పుడైనా గమనించారా? అది ప్రమాద సమయంలో చాలా వేగంగా వెళ్తుంది. అందుకు అది వాడే టెక్నిక్.. జెట్ ప్రొపల్షన్. అది తన శరీరపు పైపొర ద్వారా నీటిని లోపలికి పీల్చుకుని.. కడుపు పైభాగంలో ఉండే ఒక నాళం ద్వారా బయటికి వేగంగా వదులుతుంది. ఆ క్రమంలో పుట్టే శక్తి ద్వారా వేగంగా ముందుకు కదులుతుంది. ఇదే టెక్నిక్ ఆధారంగా సూక్ష్మ సూదుల అవసరం లేకుండానే మన కడుపులోకి, పేగుల్లోకి ఔషధాన్ని ప్రవేశపెట్టగలిగే గుళికలను (క్యాప్సూల్) మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రజ్ఞులు అభివృద్ధి చేశారు. ట్రయల్స్ పూర్తయి ఈ క్యాప్సూల్స్ అందుబాటులోకి వస్తే నిత్యం పొట్ట భాగంలో ఇన్సులిన్ ఇంజెక్షన్లు చేసుకోవాల్సిన మధుమేహ బాధితులు, అదే రీతిలో నిత్యం ఇంజెక్షన్లు చేసుకోవాల్సినవారికి ఎంతో ఉపయోగపడతాయి. నిజానికి ఇలా ఇన్సులిన్ తరహా ఔషధాలను నోటి ద్వారా తీసుకున్నప్పుడు.. ఔషధం మన ఆహారనాళం గుండా కడుపులోకి చేరి పనిచేసేలోగా చాలా రసాయనిక మార్పులకు గురవుతుంది. అందుకే వాటిని తప్పనిసరిగా ఇంజెక్షన్ రూపంలోనే ఇస్తారు.అలా కాకుండా వాటిని కూడా నోటి ద్వారా తీసుకునే వీలు కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు చాలాకాలంగా కృషి చేస్తున్నారు. ఆ క్రమంలో వారికి తోచిన ఆలోచన.. జీర్ణ రసాలకు ప్రభావితం కాని విధంగా ఔషధాన్ని గుళికల్లో ఉంచి, వాటిని నోటి ద్వారా శరీరంలోకి పంపి.. ఆ క్యాప్సూల్స్‌కు ఉన్న అతి సన్నని సూదుల ద్వారా మందు విడుదల చేసేలా చూడడం. ఆ సూదులు కడుపు గోడల్లోకి చొచ్చుకుపోయి మందును విడుదల చేస్తాయి. అంటే.. బయటి నుంచి ఇంజెక్షన్ చేయడానికి బదులుగా కడుపులోపల ఇంజెక్షన్ చేయడమన్నమాట. అలా కడుపు లోపల సైతం సూదులు ఉపయోగించకుండానే మందును మన కడుపు గోడల్లోకి విడుదల చేయడానికే ఎంఐటీ శాస్త్రజ్ఞులు స్క్విడ్‌ల గమన విధానాన్ని అధ్యయనం చేశారు. దాని ఆధారంగా వారు రెండు రకాల క్యాప్సూల్స్ రూపొందించారు. వాటిలో ఎలాంటి సూక్ష్మ సూదులూ ఉండవు. అవి మందును ఒక ధారలాగా కడుపు గోడల్లోకి చొచ్చుకుపోయేంత వేగంగా స్ప్రే చేస్తాయి. ఈ రెండు క్యాప్సూల్స్‌లో ఒకటి బ్లూబెర్రీ ఆకారంలో ఉంటే, మరొకటి ట్యూబ్ ఆకారంలో ఉంటుంది. ప్రయోగాల్లో భాగంగా ఎంఐటీ శాస్త్రజ్ఞులు ఈ క్యాప్సూల్స్ ద్వారా పందులు, కుక్కల కడుపు భాగంలోకి ఇన్సులిన్‌ను, జన్యు చికిత్సలో భాగంగా కొన్ని రకాల ఆర్ఎన్ఏలను విజయవంతంగా ప్రవేశపెట్టగలిగారు. మనుషులపై పరీక్షలు విజయవంతమై ఈ క్యాప్సూల్స్ మార్కెట్లోకి వస్తే మధుమేహ బాధితులకు ఇంజెక్షన్ల బెడద తప్పిపోతుంది!!

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

8 హైదరాబాద్ మంగళవారం 26 నవంబర్ 2024




## స్విచాఫ్‌లో రాంగోపాల్ వర్మ ఫోన్.. ఇంతకీ ఎక్కడున్నాడో మరి..?

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది.ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించిన మేరకు నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు వర్మ. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు.వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

నవచిత్ర



## లావణ్య..అందంలో రాయల్ ప్రిన్సెస్!




మెగా కోడలు లావణ్య త్రిపాఠి టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అందం, అభినయంతో స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. స్టార్ హీరోల సరసన నటించి తెలుగు సినీ ప్రియులను అలరించారు. మంచి ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. అయితే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ను గత ఏడాది లావణ్య పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటలీలో వారి పెళ్లి ఘనంగా జరిగింది. కుటుంబసభ్యులు, కొద్దిమంది సన్నిహితుల మధ్య వరుణ్, లావణ్య ఒకటయ్యారు. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలు చేయరని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వరుస ప్రాజెక్టులను లైన్ లో పెడుతున్నట్లు తెలుస్తోంది. మిస్ పర్ఫెక్ట్, పులి మేక వెబ్ సిరీస్ లతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం సతీ లీలావతి వెబ్ సిరీస్ లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె సరసన యంగ్ హీరో ప్రియదర్శి నటిస్తున్నట్టు సమాచారం. దాంతోపాటు మరో మూడు సినిమాల్లో యాక్ట్ చేస్తున్నట్లు సినీ ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అందులో ఓ కోలీవుడ్ మూవీ కూడా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే లావణ్య అటు ఫ్యామిలీ లైఫ్.. ఇటు కెరీర్ ను సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు లావణ్య. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్‌ను పోస్ట్ చేస్తుంటారు. చీరల్లో దిగిన పిక్స్ ను ఎక్కువగా షేర్ చేస్తుంటారు. నాది స్వర్ణోత్సవం సంతోషం తాజాగా లావణ్య.. బేబీ పింక్ కలర్ శారీలో దిగిన పిక్స్‌ను పోస్ట్ చేశారు. సింపుల్‌గా రెడీ అయ్యి తీసుకున్న ఫోటోస్ పోస్ట్ చేశారు. లవ్ సింబల్ ను క్యాప్షన్‌గా ఇచ్చారు. ప్రస్తుతం లావణ్య కొత్త పిక్చర్స్.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు తెగ స్పందిస్తున్నారు. లైకులు కొడుతూ కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. మెగా కోడలు.. రాయల్ ప్రిన్సెస్ లా ఉన్నారంటూ కామెంట్లు పెడుతున్నారు. పింక్ శారీలో లావణ్య అదిరిపోయారని చెబుతున్నారు. సో నైస్ అని అంటున్నారు. సింపుల్ గా ఉంటూనే అట్రాక్ట్ చేస్తున్నారని చెబుతున్నారు. సూపర్ మెగా ప్రిన్సెస్ అని సందడి చేస్తున్నారు. మరి లావణ్య కొత్త పిక్స్ ను మీరు చూశారా?

## నాన్న గారు వజ్రోత్సవం, నాది స్వర్ణోత్సవం




తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి నందమూరి తారక రామారావు. సినిమా ఇండస్ట్రీలో ఆయన ఎంట్రీ సంచలనం, ఆయన తక్కువ సమయంలోనే తెలుగు సినిమా చరిత్రలో నిలిచి పోయే సినిమాలను చేయడం జరిగింది. ఆయన మొదటి సినిమా 'మనదేశం' విడుదల అయ్యి సరిగ్గా 75 సంవత్సరాలు పూర్తి అయింది. ఈనెల 24న మనదేశం సినిమా విడుదల అయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వజ్రోత్సవం జరుపుకుంటున్నారు. నందమూరి ఫ్యాన్స్ పలు చోట్ల సీనియర్ ఎన్టీఆర్ సినిమాలు ప్రదర్శిస్తూ వేడుకలు నిర్వహిస్తున్నారు. మోడ్రన్ లుక్స్‌లో మెరిసిపోతున్న గ్లామర్ క్వీన్ కృతి సినిమా పరిశ్రమలో ఎన్టీఆర్ వజ్రోత్సవం జరుపుకుంటున్న ఈ ఏడాదిలోనే నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్లు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవం జరుపుకున్నారు. ఇటీవలే బాలయ్య స్వర్ణోత్సవం జరుపుకున్న విషయం తెల్సిందే. ఆ విషయమై బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. తాను స్వర్ణోత్సవం జరుపుకున్న ఏడాదిలోనే నాన్నగారి వజ్రోత్సవం జరగడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇదో గొప్ప అనుభవం. ఆయన వారసుడిగా పుట్టినందుకు గర్విస్తున్నా. నాన్న నుంచి నన్ను, నా కుటుంబ సభ్యులను ఆధరిస్తూ మా అందరికి ప్రోత్సాహం అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో సహకరించిన ప్రేక్షకులతో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన బాలకృష్ణ సోషల్ మీడియా ద్వారా తన సంతోషంను పంచుకున్నారు. సినిమాల్లో సీనియర్ ఎన్టీఆర్ మొదటి నుంచి ప్రత్యేకమైన పాత్రలు, ప్రత్యేకమైన సినిమాలు చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. తెలుగువారు గర్వించే విధంగా ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారు. ప్రతి రోజు ఎన్టీఆర్ ను గురించి ఏదో ఒక చోట తెలుగు సినిమా ప్రముఖులు గుర్తు చేసుకుంటూనే ఉంటారు. బాలకృష్ణ సైతం తెలుగు సినిమా ఇండస్ట్రీకి అశేష కృషి చేయడం జరిగింది. నందమూరి ఫ్యామిలీ చేసిన సినిమాలు తెలుగు సినిమా చరిత్రలో నిలిచి పోయినవి చాలానే ఉన్నాయి. ప్రస్తుతం బాలకృష్ణ చేస్తున్న సినిమాల విషయానికి వస్తే... బాబీ దర్శకత్వంలో డాకు మహారాజ్ సినిమాను చేయడం జరిగింది. ఆ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా భారీ వసూళ్లు సొంతం చేసుకోవడం ఖాయం అంటూ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు అఖండ 2 సినిమాలోనూ నటిస్తున్నాడు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న అఖండ 2 సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2025లోనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## పుష్ప 2 సినిమాను అడ్డుకోవడం ఎవరి వల్ల కాదు.. సోషల్‌మీడియా ట్రోల్స్‌పై అంబటి రాంబాబు ఫైర్



పుష్ప 2 చిత్రంపై సోషల్‌మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్స్‌పై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబు స్పందించారు. అల్లు అర్జున్ సినిమాను చూడకుండా ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. గుంటూరులో అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. పుష్ప 2 సినిమాపై కొందరికి అసూయగా ఉందని.. కానీ ఆ సినిమా విజయాన్ని ఆపలేరని పేర్కొన్నారు.అల్లు అర్జున్ సినిమాను చూడకుండా ఎవరూ ఆపలేరని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అతనొక ఇంటర్నేషనల్ స్టార్ అని తెలిపారు. పుష్ప 2ను అడ్డుకోవడం ఎవరి వల్ల కాదని పేర్కొన్నారు. గతంలో జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను కూడా అడ్డుకోవాలని చూశారని.. కానీ ఏమైందని ప్రశ్నించారు. సినిమా బాగుంటే ఎవరైనా చూస్తారని స్పష్టం చేశారు.పుష్ప 2 సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అంబటి రాంబాబు తెలిపారు. తాను కూడా ఆ సినిమాను చూసేందుకు రెడీగా ఉన్నానన్నారు. పుష్ప 2 సినిమాపై కొంతమందికి జెలసీగా ఉందని అన్నారు. అరచేతిని అడ్డం పెట్టుకుని ఒక సినిమా విజయాన్ని ఆపలేరని పేర్కొన్నారు. ఎన్టీఆర్, అల్లు అర్జున్ చిత్రాలను అడ్డుకోవాలని అనుకోవడం అవివేకమని విమర్శించారు.వైసీపీకి చెందిన సోషల్‌మీడియా కార్యకర్తలను అరెస్టు చేయడంపై అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెడితే టీడీపీ వాళ్లు కూడా అరెస్టు చేస్తామని సీఎం చంద్రబాబు నీతి వాక్యాలు చెప్పారని.. మరి వైసీపీ నేతలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేసినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులతో పాటు తమ కుటుంబ సభ్యులపై టీడీపీ నాయకులు పెట్టిన పోస్టులపై ఈ నెల 17, 18 , 19వ తేదీల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆ ఫిర్యాదులపై నిన్న సదరు పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా.. స్పష్టమైన సమాధానం రాలేదని చెప్పారు.స్పీకర్‌గా ఉన్న వ్యక్తి వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అంబటి రాంబాబు తెలిపారు. మంత్రి నారా లోకేశ్ కూడా జగన్‌పై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారమే నడుచుకుంటున్నామని చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని.. వారు స్పందించకుంటే న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

## లక్కీ భాస్కర్ ఓటీటీలోకి వచ్చేస్తున్నాడు.. దుల్కర్ సల్మాన్ ఫ్యాన్స్ గెట్ రెడీ



ఇటీవలే 'లక్కీ భాస్కర్' సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నాడు మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ బ్యాంకింగ్ సెక్టార్‌లో జరిగే స్కాం నేపథ్యంలో సాగే ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించాడు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ ఇక ఓటీటీలో సందడి చేయనుంది.

పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో నవంబర్ 28న ప్రీమియర్ కానుంది. నెట్‌ఫ్లిక్స్‌లో కూడా తెలుగుతోపాటు ఆయా భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇంకేంటి మరి థియేటర్‌లో మిస్సయిన వారు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి. ఫస్ట్ డే నుంచి రికార్డు వసూళ్లతో నాలుగో వారం తర్వాత కూడా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతోంది. రూ.100 కోట్లకు వసూళ్లతో దూసుకెళ్తోన్న లక్కీ భాస్కర్ మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టాస్తాడనేది ఆసక్తికరంగా మారింది.నా పేరు భాస్కర్ కుమార్.. నా జీతం ఆరు వేల రూపాయలు. బార్డర్ లైన్ దరిద్రంలో బతుకుతున్నా.. నేనే కావాలని నన్ను చేసుకుంది నా భార్య సుమతి. నా బలం నా భార్య.. అసలు కథ ఇప్పుడే మొదలైందంటూ.. కాలి గోటి నుంచి తల వరకు ఏది కావాలంటే అది కొనుక్కో.. అంత సంపాదించానంటూ.. అంటూ సాగే డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య తెరకెక్కించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు.

## ఎ రెండో రోజు ఐపీఎల్ వేలంలో భారీ ధర పలికిన మార్కో జాన్సెన్.. ఎంతంటే..!



**న్యూదిల్లీ–నవభూమి:** ఐపీఎల్ 2025 కోసం ఆదివారం మొదలైన ఆటగాళ్ల వేలం రెండో రోజైన సోమవారం కూడా కొనసాగుతోంది. ఇవాళ్టి వేలంలో ఇప్పటి వరకు దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో జాన్సెన్ భారీ ధర పలికాడు. పంజాబ్ కింగ్స్ జట్టు జాన్సెన్‌ను రూ.7 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కృనాల్ పాండ్యా కూడా భారీ ధరకు అమ్ముడుపోయాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆయనను రూ.5.75 కోట్లకు దక్కించుకుంది.

అదేవిధంగా భారత్‌కు చెందిన యువ ఆటగాడు నితీష్ రానాను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.4.20 కోట్లకు కొనుగోలు చేసింది. మరో ఇండియన్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.3.20 కోట్లకు దక్కించుకుంది. సామ్ కరన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రూ.2.40 కోట్లకు కొన్నది. మరో స్టార్ ప్లేయర్ ఫాఫ్ డూప్లెసిస్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. యువ ఆటగాడు రోవ్‌మన్ పావెల్‌ను కేకేఆర్ టీమ్ రూ.1.50 కోట్లకు దక్కించుకుంది.కేన్ మామగా ప్రసిద్ధి చెందిన కేన్ విలియమ్సన్‌ను వేలంలో ఎవరూ కొనుగోలు చేయలేదు. అదేవిధంగా భారత్‌కు చెందిన అజింక్య రహానే, మయాంక్ అగర్వాల్, పృథ్వీ షాలకు కూడా ఊహించని షాక్ తగిలింది. పది ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఏ ఒక్క ఫ్రాంచైజీ కూడా వారిని కొనేందుకు ముందుకు రాలేదు.

## ఐపీఎల్ వేలంలో నీతా ఫ్యాషన్ సెన్స్.. ఆమె ధరించిన ప్యాంట్‌సూట్ ధర ఎంతో తెలుసా..?



**న్యూదిల్లీ–నవభూమి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రెస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటుంది. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. తాజాగా దుబాయ్‌లోని జెడ్డా వేదికగా జరుగుతున్న ఐపీఎల్ వేలం 2025 లోమరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. నీతా అంబానీ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యజమాని అన్న విషయం తెలిసిందే. వేలం తొలిరోజు కార్యక్రమంలో నీతా అంబానీ ఖరీదైన సూట్‌లో ఎంతో హుందాగా దర్శనమిచ్చారు. మెటాలిక్ థ్రెడింగ్‌తో రూపొందించిన నేవీ బ్లూ సూట్‌ను ధరించి ఆకర్షణీయంగా కనిపించారు. వీటితోపాటు సన్ గ్లాసెస్, ఆకర్షణీయమైన డైమండ్ చెవిపోగులు, ప్రత్యేక ఉంగరాన్ని ధరించి వచ్చారు. ఆమె ధరించిన వాచ్, హీల్స్ కూడా ప్రత్యేకంగా అనిపించాయి. ఆమె చేతిలో విలాసవంతమైన ఒక హ్యాండ్‌బ్యాగ్ కూడా కనిపించింది.

నవక్రీడ

## పెర్త్ టెస్ట్‌లో భారత్ ఘన విజయం.. టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి టీమిండియా



**న్యూదిల్లీ–నవభూమి:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భారత్ తొలి విజయాన్ని నమోదు చేసింది. పెర్త్ టెస్ట్‌లో భారత్ 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది. దాంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై టీమిండియా ఆశలు సజీవంగా ఉన్నాయి. టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా మరో మూడు మ్యాచుల్లో విజయం సాధించాలి. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ అనంతరం టీమిండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. పాయింట్ల శాతం 58.33 నుంచి 61.11కి చేరింది. ఆస్ట్రేలియా 13 మ్యాచుల్లో నాలుగో ఓటమితో రెండోస్థానానికి పడిపోయింది. ఆ జట్టు ఖాతాలో ప్రస్తుతం 90 పాయింట్లు ఉన్నాయి. 15 మ్యాచుల్లో భారత్‌కు ఇది తొమ్మిదో విజయం. ప్రస్తుతం టీమిండియా ఖాతాలో 110 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాత స్థానంలో శ్రీలంక, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండిస్ జట్లు నిలిచాయి.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**